12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు
విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు
విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 13 సంచిక : 14 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 19 సెప్టెంబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :13 ISSUE :14 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 19 SEPTEMBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# పోర్టు ఆధారిత అభివృద్ధిపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి..

## ఒకేసారి 28 ప్రాజెక్టులు.. 20,000 ఉద్యోగాలు

- రూ.22,177 కోట్ల విలువైన 28 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం
- ఈ ప్రాజెక్టుల ద్వారా సుమారు 19,739 మందికి కొత్తగా ఉపాధి అవకాశాలు
- ఏపీని హార్డ్‌వేర్, పోర్టు ఆధారిత పారిశ్రామిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం
- ఎగుమతుల ర్యాంకింగ్‌లో దేశంలోనే 10వ స్థానంలో నిలిచిన తిరుపతి జిల్లా
- ఆమోదం పొందిన ప్రాజెక్టులను 6 నెలల్లో ప్రారంభించాలని సీఎం ఆదేశం



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన 21వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో రూ.22,177.84 కోట్ల విలువైన 28 పారిశ్రామిక ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో కొత్తగా 19,739 మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. ఇంధన, ఐటీ, ఆహార శుద్ధి, తయారీ, పర్యాటక రంగాలకు చెందిన ఈ ప్రతిపాదనలతో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

**హార్డ్‌వేర్, పోర్టు ఆధారిత అభివృద్ధిపై ఫోకస్**

ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు రెండు ప్రధాన లక్ష్యాలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. రాష్ట్రాన్ని దేశంలోనే కీలకమైన హార్డ్‌వేర్ తయారీ కేంద్రంగా (హబ్) తీర్చిదిద్దడంతో పాటు, తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకుంటూ పోర్టు ఆధారిత పారిశ్రామిక వ్యవస్థను (ఎకో సిస్టమ్) నిర్మించాలని ఆదేశించారు. సెమీ కండక్టర్లు, చిప్ తయారీ, రోబోటిక్స్ వంటి ఆధునిక రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షించాలని సూచించారు. కొప్పర్తి, తిరుపతి, లేపాక్షి ఎలక్ట్రానిక్స్ హబ్‌లలో పరిశోధన, డిజైన్, తయారీతో కూడిన పూర్తిస్థాయి ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ రంగాల్లో పెట్టుబడుల కోసం తైవాన్‌తో సంప్రదింపులు జరుపుతున్నట్లు మంత్రి నారా లోకేశ్ తెలిపారు.

**నైపుణ్యాభివృద్ధి, ఎగుమతులే లక్ష్యం**

రాష్ట్రంలోని యువతకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. 10వ తరగతి నుంచే నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, ఇందుకు స్కిల్ మ్యాపింగ్ నిర్వహించాలని సీఎం ఆదేశించారు. శ్రీసిటీ వంటి పారిశ్రామిక కేంద్రాల వల్ల తిరుపతి జిల్లా ఎగుమతుల ర్యాంకింగ్‌లో దేశంలోనే 10వ స్థానంలో, తూర్పుగోదావరి 12వ స్థానంలో నిలిచాయని, వీటిని టాప్-5కి తీసుకురావడమే లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు.మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు

- మిగతా 2లో



## ప్రతిభ కేంద్రాలుగా ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు..

## ఏఐ స్కిల్స్ తప్పనిసరి

### నారా లోకేశ్ ఆదేశాలు

- నిమ్మకూరులో ఐఐటీ-జేఈఈ/నీట్ అకాడమీ ఏర్పాటుకు ఆమోదం
- 10 రెసిడెన్షియల్ స్కూళ్లను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లుగా అభివృద్ధి చేయాలని నిర్ణయం
- విద్యార్థులకు ఏఐ స్కిల్స్‌తో పాటు కంప్యూటర్ ల్యాబ్స్ తప్పనిసరి
- సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం

- మిగతా 2లో

### అంబటి రాంబాబుకు ఈడీ నోటీసులు...

## విచారణకు రావాలంటూ ఫోన్ ద్వారా సమాచారం..



పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి అంబటి రాంబాబుకు మరో షాక్ తగిలింది. విచారణకు హాజరు కావాలని నోటీసులు జారీ చేసింది ఈడీ. సెప్టెంబర్ 11వ తేదీనే నోటీసుకు పంపినట్లు

- మిగతా 2లో

## చంద్రబాబు చేతుల మీదుగా.. నేడు విశాఖలో చారిత్రక ఘట్టం



- విశాఖలో 40 ఏళ్ల సమస్యకు కూటమి ప్రభుత్వం పరిష్కారం
- నేడు 28,445 కుటుంబాలకు ఇంటి పట్టాలు పంపిణీ చేయనున్న సీఎం చంద్రబాబు
- రూ.8,874 కోట్ల విలువైన 399 ఎకరాల భూమి క్రమబద్ధీకరణ
- ఇంటిపై పూర్తి హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్న ముఖ్యమంత్రి
- విశాఖ అభివృద్ధిలో పేదలను భాగస్వాములను చేస్తామని వెల్లడి

- మిగతా 2లో



## వైసీపీ హయాంలో ఏపీపీఎస్సీని స్కామ్‌గా మార్చారు

### 'జెన్ జీ' ఇంటరాక్షన్‌లో బుద్దా వెంకన్న

- విజయవాడలోని గాంధీజీ మహిళా కళాశాలలో జెన్ జీ ఇంటరాక్షన్
- వైసీపీ హయాంలో ఉద్యోగాల భర్తీలో అవకతవకలు జరిగాయన్న బుద్దా వెంకన్న
- వీటన్నింటిపై విచారణ జరిపి బాధ్యులను శిక్షిస్తామని వెల్లడి

- మిగతా 2లో



## రాయలసీమ పౌరుషం ఏమిటో చూపిస్తాం

- సీమ ప్రాంత అభివృద్ధికి ప్రతిరూపంగా కొత్త పార్టీ రాబోతోందన్న విజయసాయిరెడ్డి
- టీడీపీ, వైసీపీ రెండూ కుటుంబ రాజకీయాలకే ప్రాధాన్యతనిచ్చాయని విమర్శ
- యువత భాగస్వామ్యంతో సీమను తిరిగి రతనాలసీమగా మారుస్తానని హామీ

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త శకం ప్రారంభం కాబోతోందని, రాయలసీమ ప్రాంత అభివృద్ధి, స్థానిక ప్రజల ఆత్మగౌరవానికి ప్రతిరూపంగా

- మిగతా 2లో

## కేసీఆర్, హరీశ్ రావు భూములపై పూర్తి ఆధారాలు ఉన్నాయి



- కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారన్న పొంగులేటి
- 2004లో ఒక ఎకరా మాత్రమే చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల భూములు ఎలా వచ్చాయని ప్రశ్న
- తమ గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఓవర్ లాప్ ల్యాండ్‌లో ఉన్నారని, సర్వే అనంతరం వ్యత్యాసాలు బయటపడితే ఆయనకు నోటీసులు ఇస్తామని తెలంగాణ రెవెన్యూ మంత్రి

- మిగతా 2లో

### నౌకను ఢీకొట్టి మాపైనే నిందలా?..

## పాక్ తీరుపై మండిపడ్డ భారత్



పెన్ పవర్ డెస్క్:అరేబియా సముద్రం అంతర్జాతీయ జలాల్లో భారత్-పాక్ యుద్ధ నౌకలు ఢీకొన్న ఘటనలో పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్ ప్రత్యేక ఆర్థిక మండలిలో భారత నౌక రెచ్చగొట్టే, ఆమోదయోగ్యం కాని చర్యలకు పాల్పడిందని ఆ దేశ విదేశాంగశాఖ చేసిన ఆరోపణలు అసంబద్ధమైనవని స్పష్టం చేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జయస్వాల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. దాయాది దేశం తీరుపై మండిపడ్డారు."నౌకను ఢీకొట్టిన వ్యవహారంపై పాక్ రాయబారికి సమన్లు

- మిగతా 2లో



## దుగరాజపట్నంలో భారీ షిప్‌యార్డ్.. రూ.15 వేల కోట్ల పెట్టుబడి!

- దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్
- ఎండీఎల్‌తో ఏపీ ప్రభుత్వ ఎంవోయూ
- ఐదేళ్లలో రూ.15 వేల కోట్ల పెట్టుబడి
- 45 వేల మందికి ఉపాధి అవకాశాలు
- ఏటా 12 లక్షల గ్రాస్ టన్నుల సామర్థ్యం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో షిప్‌బిల్డింగ్ రంగానికి భారీ ఊతం లభించనుంది. దుగరాజపట్నంలో గ్రీన్‌ఫీల్డ్ షిప్‌యార్డ్ ఏర్పాటు చేసేందుకు 'మజగావ్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్' (ఎండీఎల్)తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సచివాలయంలో ఎండీఎల్, 'నేషనల్ షిప్‌బిల్డింగ్ అండ్ హెవీ ఇండస్ట్రీస్ పార్క్-ఏపీ' (ఎన్ఎస్‌హెచ్ఐపీ-ఏపీ) మధ్య ఎంవోయూ జరిగింది.వచ్చే ఐదేళ్లలో ఈ ప్రాజెక్టుపై ఎండీఎల్ సుమారు రూ.15 వేల కోట్లు పెట్టుబడి పెట్టనుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 45 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. షిప్‌బిల్డింగ్‌తో పాటు మెరైన్ ఇంజినీరింగ్, లాజిస్టిక్స్, సర్వీసులు, అనుబంధ పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందే అవకాశం ఉంది.ప్రతిపాదిత షిప్‌యార్డ్ ఏటా 12 లక్షల గ్రాస్ టన్నుల నౌకల నిర్మాణ సామర్థ్యంతో ఏర్పాటు కానుంది. ట్యాంకర్లు,

- మిగతా 2లో



## పాకిస్థాన్‌లో మసీదుపై ఆత్మాహుతి దాడి.. 15 మంది మృతి

- పాకిస్థాన్‌లోని కోహట్‌లో మసీదుపై ఉగ్ర దాడి
- ఈ ఘటనలో ఐదుగురు పోలీసులతో సహా 15 మంది మృతి
- 50 మందికి పైగా తీవ్ర గాయాలు, పలువురి పరిస్థితి విషమం
- పోలీసు కార్యాలయమే లక్ష్యంగా దాడి జరిగినట్లు అనుమానం
- ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత ప్రకటించలేదు

- మిగతా 2లో

## ఏఐని పూర్తిగా అదుపులో ఉంచే సాంకేతిక విజ్ఞానం ఇంకా రాలేదు

- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మానవ నియంత్రణలోనే ఉండాలి
- ఏఐ నియంత్రణకు అమెరికా, చైనా మధ్య ఒప్పందం కీలకం
- దేశాలు, కంపెనీలు తమ డేటాపై నియంత్రణ కలిగి ఉండాలి
- భారత్ ఏఐ మిషన్ అందరికీ అందుబాటులో ఉండాలన్న వినయ్ క్వాత్రా
- సియాటెల్‌లో భారత సంతతి టెక్ నిపుణులతో కీలక సమావేశం

- మిగతా 2లో





## నందిగ్రామ్‌లో అనూహ్య మలుపు.. కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన మమత!

- నందిగ్రామ్ బరి నుంచి తప్పుకున్న మమత వర్గం అభ్యర్థి
- కాంగ్రెస్ అభ్యర్థికి పూర్తి మద్దతు ప్రకటించిన దీదీ
- ఇండియా కూటమి ఐక్యత కోసమే ఈ నిర్ణయమన్న మమత
- బీజేపీ ఒక జుమ్లా పార్టీ అని తీవ్ర విమర్శలు

- మిగతా 2లో

# చంద్రబాబు చేతుల మీదుగా.. నేడు విశాఖలో చారిత్రక ఘట్టం

విశాఖపట్నంలో దశాబ్దాలుగా నెలకొన్న ఒక జటిల సమస్యకు పరిష్కారం లభించింది. ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని, వాటిపై యాజమాన్య హక్కుల కోసం 40 ఏళ్లుగా ఎదురుచూస్తున్న వేలాది పేద, మధ్య తరగతి కుటుంబాల కల రేపు సాకారం కానుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం విశాఖపట్నం వేదికగా ఈ చారిత్రక కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. మొత్తం 28,445 కుటుంబాలకు రూ.8,874 కోట్ల విలువైన భూమిపై సంపూర్ణ హక్కులు కల్పిస్తూ పట్టాలను అందజేయనున్నారు.

**దశాబ్దాల సమస్యకు ఫుల్‌స్టాప్**

విశాఖ నగర పరిధిలోని అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాల్లో పేదలు ఇళ్లు నిర్మించుకుని దశాబ్దాలుగా నివసిస్తున్నారు. అయితే, ఆ ఇంటి స్థలంపై వారికి పూర్తి హక్కులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆస్తిని అమ్ముకోలేని, బదలాయించలేని పరిస్థితితో పాటు, భవిష్యత్తుపై భరోసా కరవైంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు కూటమి ప్రభుత్వం నడుం బిగించింది. మొత్తం 399 ఎకరాల విస్తీర్ణంలోని 19,33,853 చదరపు గజాల భూమిని క్రమబద్ధీకరించి, ఆయా కుటుంబాలకు పూర్తి హక్కులు కల్పించేందుకు రంగం సిద్ధం చేసింది. విశాఖలో ఇంత భారీ స్థాయిలో భూముల క్రమబద్ధీకరణ చేపట్టి పట్టాలు పంపిణీ చేయడం ఇదే తొలిసారి.

**పేద కుటుంబాల కలను నిజం చేస్తున్నా: సీఎం చంద్రబాబు**

ఈ కార్యక్రమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "తమకంటూ పూర్తి హక్కులతో సొంతిల్లు ఉండాలనేది ప్రతి ఒక్క కుటుంబ కల. అలాంటి వేల మంది కలను నిజం చేసేందుకే విశాఖ వస్తున్నా" అని ఆయన పోస్ట్ చేశారు. ఇది కేవలం పట్టాల పంపిణీ కాదని, 28 వేల కుటుంబాలకు వారి నివాసాలపై పూర్తి హక్కు కల్పించే చరిత్రాత్మక సందర్భమని పేర్కొన్నారు. ఈ పట్టాతో ప్రతి కుటుంబానికి విలువైన ఆస్తి, భవిష్యత్తుకు భద్రత, పిల్లలకు వారసత్వ సంపదతో పాటు ఆత్మగౌరవం, భరోసా లభిస్తాయని సీఎం వివరించారు. దశాబ్దాలుగా ఎదురుచూసిన కుటుంబాల ఆనందం చూడటమే ప్రభుత్వానికి నిజమైన సంతృప్తి అని ఆయన అన్నారు. 2014-19 మధ్య కాలంలో నాటి ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి ప్రయత్నించి కొన్ని జీవోలను జారీ చేసినా, ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో అది పూర్తిస్థాయిలో ముందుకు సాగలేదు. మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా సమీక్షల్లో ప్రజాప్రతినిధులు ఈ సమస్యను సీఎం దృష్టికి తీసుకురావడంతో, అభ్యంతరాలు లేని ప్రభుత్వ స్థలాల్లోని ఇళ్లను క్రమబద్ధీకరించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

**మండలాల వారీగా లబ్ధిదారులు**

ఈ క్రమబద్ధీకరణ ద్వారా గాజువాక నుంచి భీమిలి వరకు అనేక ప్రాంతాల కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి. అత్యధికంగా విశాఖ రూరల్‌లో 9,261 కుటుంబాలు, గాజువాకలో 4,353, ములగాడలో 4,213, గోపాలపట్నంలో 3,253, పెందుర్తిలో 2,722, పెదగంట్యాడలో 1,910, మహారాణిపేటలో 1,235, సీతమ్మధారలో 668, భీమిలిలో 464, ఆనందపురంలో 349, పద్మనాభంలో 17 కుటుంబాలు ఈ ప్రయోజనం పొందనున్నాయి.

**సీఎం పర్యటన వివరాలు**

ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం ఉదయం 10.30 గంటలకు విశాఖకు చేరుకుంటారు. ముందుగా ఆర్‌కే బీచ్‌లో 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులు, మత్స్యకారులతో ముచ్చటిస్తారు. అనంతరం ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో జరిగే బహిరంగ సభలో పాల్గొని, లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేస్తారు. కార్యక్రమం ముగిసిన తర్వాత తిరిగి అమరావతికి ప్రయాణమవుతారు.

## ఎడిటర్ వ్యూ

### నందిగ్రామ్‌లో అనూహ్య మలుపు.. కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన మమత!

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. నందిగ్రామ్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు తెలుపుతున్నట్లు మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించారు. తమ పార్టీ అభ్యర్థి నామినేషన్‌ను ఉపసంహరించుకున్న నేపథ్యంలో, బీజేపీకి వ్యతిరేకంగా 'ఇండియా' కూటమి ఐక్యతను చాటేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

ఉప ఎన్నికకు ఇంకా నెల రోజుల సమయం ఉండగానే, మమత నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అభ్యర్థి సంచితా ప్రధాన్ అనూహ్యంగా తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఈ పరిణామంతో తాము మరో అభ్యర్థిని బరిలోకి దించబోమని, కాంగ్రెస్ అభ్యర్థి మిలన్ ప్రధాన్‌కు పూర్తిస్థాయిలో మద్దతిస్తామని మమతా బెనర్జీ వెల్లడించారు. ఈ సందర్భంగా మమత బెనర్జీ మాట్లాడుతూ, "మేము పోరాటానికి సిద్ధంగా ఉన్నాము. దేశం నుంచి బీజేపీని తరిమికొట్టడమే మా లక్ష్యం. ఇండియా కూటమికి మా పూర్తి సంఘీభావం ఉంటుంది" అని పేర్కొన్నారు. అంతకుముందు రోజు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తనకు ఫోన్ చేశారని, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సైతం మద్దతు తెలుపుతూ సందేశం పంపారని ఆమె వివరించారు. ఇదే క్రమంలో బీజేపీని ఒక 'జుమ్లా పార్టీ'గా ఆమె అభివర్ణించారు. రాష్ట్ర సచివాలయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి సువేందు అధికారిని కలిసిన తర్వాత సంచితా ప్రధాన్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకోవడం గమనార్హం. కాగా టీఎంసీలోని రెండు వర్గాలకు ఎన్నికల సంఘం కొత్త గుర్తులను కేటాయించింది. మమత వర్గానికి 'ఫుట్‌బాల్ ప్లేయర్', ప్రత్యర్థి వర్గానికి 'ఎన్వలప్' గుర్తులను కేటాయించిన సంగతి తెలిసిందే.

### వైసీపీ హయాంలో ఏపీపీఎస్సీని స్కామ్‌గా మార్చారు

విజయవాడలోని గాంధీజీ మహిళా కళాశాలలో నిర్వహించిన 'జెన్ జీ – ఇంటరాక్షన్' కార్యక్రమంలో టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బుద్దా వెంకన్న పాల్గొని విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా డీఎస్సీ, ఏపీపీఎస్సీ నోటిఫికేషన్లపై విద్యార్థినులు అడిగిన పలు ప్రశ్నలకు, సందేహాలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, గ్రూప్స్ నియామకాలతో సహా ఉద్యోగాల భర్తీని ఒక స్కామ్‌లా మార్చేసి బ్యాక్ డోర్ పద్ధతిలో తమ అనుచరులకు ఉద్యోగాలు ఇచ్చుకున్నారని మండిపడ్డారు. ఈ అక్రమాల వల్ల లక్షలాది మంది ప్రతిభావంతులైన నిరుద్యోగులు నష్టపోయారని, కూటమి ప్రభుత్వం వీటన్నింటిపై పూర్తిస్థాయి విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షిస్తుందని వెల్లడించారు. గత ప్రభుత్వ లోపాలను సరిదిద్దుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఏపీపీఎస్సీ వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నారని, భవిష్యత్తులో ప్రశ్నాపత్రాల లీకేజీలకు తావులేకుండా అత్యంత పారదర్శకమైన, ఆధునిక భద్రతా ప్రమాణాలతో కూడిన వ్యవస్థను రూపుదిద్దుతున్నారని బుద్దా వెంకన్న తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేసిన మెగా డీఎస్సీ నియామక ప్రక్రియను ఎటువంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా, అభ్యర్థులకు సరిపడా సమయం కల్పిస్తూ సమర్థవంతంగా ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగంలో లక్షలాది ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు అంతర్జాతీయ సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకు లోకేశ్ కృషి చేస్తున్నారని కొనియాడారు.

### ఏఐని పూర్తిగా అదుపులో ఉంచే సాంకేతిక విజ్ఞానం ఇంకా రాలేదు

వేగంగా విస్తరిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ ఎల్లప్పుడూ మానవ నియంత్రణలోనే ఉండాలని, దీని కోసం ప్రభుత్వాలు, టెక్నాలజీ కంపెనీల మధ్య అంతర్జాతీయ స్థాయిలో బలమైన నిబంధనలు అవసరమని మైక్రోసాఫ్ట్ ఛైర్మన్, సీఈఓ సత్య నాదెళ్ల అన్నారు. ఈ ప్రక్రియలో అమెరికా, చైనా దేశాల మధ్య అవగాహన అనేది అత్యంత కీలకమైన తొలి అడుగని ఆయన స్పష్టం చేశారు. సెప్టెంబర్ 17న సియాటెల్‌లో జరిగిన 'ఐడియాస్ ఫర్ ఇండియా' ఫోరమ్‌లో ఆయన ప్రసంగించారు. ఏఐ రంగంలో శక్తివంతమైన ఆవిష్కరణలు వస్తున్నప్పటికీ, దాని నియంత్రణకు సంబంధించిన కీలక ప్రశ్నలకు సమాధానాలు ఇంకా లభించలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "ఏఐని పూర్తిగా అదుపులో ఉంచే సాంకేతిక విజ్ఞానం (సైన్స్ ఆఫ్ అలైన్‌మెంట్) మన వద్ద ఇంకా సిద్ధంగా లేదు. కానీ అత్యంత శక్తివంతమైన టెక్నాలజీ మాత్రం మన చేతిలో ఉంది. ఇది ఒక వాస్తవం" అని ఆయన వివరించారు. మానవాళికి సేవ చేయని, మనిషి నియంత్రణలో లేని ఏ టెక్నాలజీ అయినా నిష్ప్రయోజనమని సత్య నాదెళ్ల తేల్చిచెప్పారు. ఏఐ అభివృద్ధిలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొంటూనే, దాని వల్ల కలిగే ప్రయోజనాలను ప్రపంచానికి అందించాలని సూచించారు. అయితే, ఊహించని పరిణామాలను నివారించేందుకు నిరంతర ప్రయత్నాలు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ప్రభుత్వాల పాత్ర గురించి మాట్లాడుతూ, ఏఐ పాలనలో తొలి అడుగు అమెరికా-చైనా మధ్య ఏకాభిప్రాయంతో కూడిన నిబంధనల రూపకల్పనే అని పునరుద్ఘాటించారు. అయితే ఈ చర్చల్లో ప్రపంచంలోని ఇతర దేశాలను కూడా భాగస్వాములను చేయాలని ఆయన అన్నారు. ఏఐని అభివృద్ధి చేస్తున్న కంపెనీలు, దేశాలు కలిసికట్టుగా ఉమ్మడి నిబంధనలు రూపొందించుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశాలతో పాటు కంపెనీలకు కూడా తమ పరిజ్ఞానం, డేటాపై పూర్తి నియంత్రణ ఉండటం చాలా ముఖ్యమని నాదెళ్ల పేర్కొన్నారు. "దేశాలు తమ పరిజ్ఞానాన్ని తమ నియంత్రణలో ఉంచుకోవాలి" అని ఆయన అన్నారు. ఇలాంటి భద్రత, భరోసా ఉన్నప్పుడే దేశాలు, కంపెనీలు ఏఐ రంగంలో పూర్తిస్థాయిలో పాల్గొంటాయని, వేరొకరి సాంకేతిక ఆధిపత్యానికి లోబడకుండా ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అమెరికాలో భారత రాయబారి వినయ్ క్వాత్రా మాట్లాడుతూ, డేటా వినియోగం, మోడల్ ట్రైనింగ్ వంటి అంశాలపై ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. భారత్ ఏఐ మిషన్ అందరికీ అందుబాటులో ఉండేలా, పారదర్శకంగా, సురక్షితంగా, నమ్మకంతో కూడుకున్నదై ఉండాలని పునరుద్ఘాటించారు. భారత కాన్సులేట్ జనరల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 40 మందికి పైగా భారత సంతతికి చెందిన సీఈఓలు, టెక్నాలజీ అధికారులు పాల్గొన్నారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీకండక్టర్లు వంటి పలు కీలక రంగాలపై చర్చించారు.

### అంబటి రాంబాబుకు ఈడీ నోటీసులు... విచారణకు రావాలంటూ ఫోన్ ద్వారా సమాచారం..

- మొదటి పేజి తరువాయి

ఆయనకు ఈడీ అధికారులు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే.. తనకు ఏ నోటీసులు అందలేదని ఈడీ అధికారులకు తెలిపారు అంబటి. విచారణకు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయనకు అధికారులకు స్పష్టం చేసినట్లు సమాచారం. పలు కేసుల్లో గతంలో అరెస్టైన అంబటికి ఈడీ నేరుగా నోటీసులు జారీ చేయడంపై చర్చనీయాంశంగా మారింది. అంబటి రాంబాబు సుమారు పలు కేసులకు సంబంధించి సుమారు 18 రోజుల పాటు రిమాండ్ లో ఉన్నారు. సీఎం చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఫిర్యాదుల ఆధారంగా పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ఈడీ నోటీసులు జారీ చేయడం హాట్ టాపిక్ గా మారింది. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా పోలీసులను కేంద్ర దర్యాప్తు సంస్థలను వాడుకుంటూ తమ నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారంటూ మండిపడుతున్నారు వైసీపీ శ్రేణులు.

## ప్రతిభా కేంద్రాలుగా ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు..

# ఏఐ స్కిల్స్ తప్పనిసరి

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలను (ఏపీఆర్ఎస్) ప్రతిభావంతులను తయారుచేసే అత్యుత్తమ కేంద్రాలుగా తీర్చిదిద్దాలని, మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా అంతర్జాతీయ ప్రమాణాలను నెలకొల్పాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో శుక్రవారం ఆయన అధ్యక్షతన ఏపీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ (ఞా=జుxూ) 59వ గవర్నింగ్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెసిడెన్షియల్ విద్యావ్యవస్థను సమూలంగా బలోపేతం చేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు అకడమిక్ ఎక్సలెన్స్‌పై దృష్టి సారించి, ప్రతిభావంతులను తయారు చేసే కేంద్రాలుగా మారాలి" అని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తొలిసారిగా పత్రికా ప్రకటనల ద్వారా అభినందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పటివరకు రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివిన వారిలో 27 మంది ఐఏఎస్‌లు, 20 మంది ఐపీఎస్‌లు, 13 మంది ఐఆర్ఎస్‌లు, నలుగురు ఐఎఫ్ఎస్‌లతో పాటు ఎందరో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని అధికారులు వివరించగా, మంత్రి లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు.

**కీలక నిర్ణయాలు ఇవే..**

టెక్నాలజీలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)లో నైపుణ్య శిక్షణను తప్పనిసరి చేయాలని, అన్ని స్కూళ్లలో అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 10 ఏపీఆర్ విద్యాసంస్థలను 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లుగా అభివృద్ధి చేసే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. ఇప్పటికే తాడికొండ, కొడిగినహళ్లి పాఠశాలలు ఈ జాబితాలో ఉన్నాయి. కృష్ణా జిల్లా నిమ్మకూరులోని ఏపీఆర్ జూనియర్ కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఐఐటీ-జేఈఈ/నీట్ అకాడమీని ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరో 6 రెసిడెన్షియల్ స్కూళ్లను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు కూడా సమావేశం ఆమోదముద్ర వేసింది.

**సిబ్బంది సంక్షేమం, మౌలిక వసతులపై దృష్టి**

సిబ్బంది సంక్షేమానికి సంబంధించి కూడా పలు ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. ఏపీ రెసిడెన్షియల్ విద్యాసంస్థల సిబ్బంది పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచే ప్రతిపాదనకు బోర్డు ఆమోదం తెలిపింది. గెస్ట్ ఫ్యాకల్టీ గౌరవ వేతనాలను ఇతర సొసైటీలతో సమానంగా పెంచడంతో పాటు, పీఈటీలను పీడీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు అంగీకరించింది. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది నియామకాలకు స్టాఫింగ్ ప్యాటర్న్‌కు ఆమోదం తెలిపారు. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లలో శాశ్వత భవనాలు, మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, ఆటోమేటెడ్ స్మార్ట్ కిచెన్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. విద్యార్థుల వైద్య అత్యవసర పరిస్థితుల కోసం లక్ష రూపాయల వరకు ఖర్చు చేసే అధికారాన్ని సొసైటీ సెక్రటరీకి కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. జగ్గంపేట నియోజకవర్గంలోని భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్‌ను ప్రపంచస్థాయి క్రీడా హబ్‌గా తీర్చిదిద్దే అవకాశాలను పరిశీలించాలని లోకేశ్ ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జే. శ్యామలరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ రంజిత్ బాషా, ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా, ఏపీఆర్ఈఐఎస్ కార్యదర్శి కృష్ణమోహన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పోర్టు ఆధారిత అభివృద్ధిపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి..

- మొదటి పేజి తరువాయి

'వన్ ఫ్యామిలీ--వన్ ఎంట్రప్రెన్యూర్' విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. వీటితో పాటు రేర్ ఎర్త్ మినరల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు. ఆమోదం పొందిన ప్రాజెక్టులను కేవలం ఆరు నెలల వ్యవధిలో ప్రారంభించేలా పర్యవేక్షించాలని అధికారులకు గడువు విధించారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, పి. నారాయణ, ఇతర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ఎస్ఐపీబీ ఆమోదం పొందిన 28 ప్రాజెక్టుల పూర్తి వివరాలు:**

1.క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ - కడప జిల్లా - రూ.950 కోట్ల పెట్టుబడి - 90 ఉద్యోగాలు.
2.సాయి బయోఎనర్జీ ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ లిమిటెడ్ - నంద్యాల జిల్లా - రూ.168.56 కోట్లు - 600 ఉద్యోగాలు.
3.ఎం. వెంకటరావు ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (వీఎ= టెర్రావాంట్ జీఎ) - శ్రీ సత్యసాయి జిల్లా - రూ.3,078 కోట్లు - 1,300 ఉద్యోగాలు.
4.రిజాల్వెన్ టూ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ - కర్నూలు - రూ.980 కోట్లు -- 250 ఉద్యోగాలు.
5.ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ - విశాఖపట్నం - రూ.100 కోట్లు - 2,400 ఉద్యోగాలు.
6.డెలాయిట్ -- విశాఖపట్నం - రూ.43.75 కోట్లు - 2,500 ఉద్యోగాలు.
7.ఫోటాన్‌కోర్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ - అమరావతి -- రూ.9 కోట్లు - 45 ఉద్యోగాలు.
8.వెరిడాటా హెల్త్ ఇంక్. -అమరావతి - రూ.4.5 కోట్లు -- 50 ఉద్యోగాలు.
9.క్వాన్‌ఫ్లుయెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ - అమరావతి - రూ.5 కోట్లు - 30 ఉద్యోగాలు.
10. ట్రైక్వాంటా ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ --అమరావతి -- రూ.35 కోట్లు - 175 ఉద్యోగాలు.
11. క్వాంటమ్ కోడాన్ ప్రైవేట్ లిమిటెడ్ - అమరావతి - రూ.167 కోట్లు - 126 ఉద్యోగాలు.
12. శ్రిష్టి క్వాంటమ్ ప్రైవేట్ లిమిటెడ్ - అమరావతి - రూ.100 కోట్లు -- 110 ఉద్యోగాలు.
13. ఆరోహక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ - అమరావతి -- రూ.62 కోట్లు - 300 ఉద్యోగాలు.
14. గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ - మచిలీపట్నం -- రూ.8,000 కోట్లు -- 8,000 ఉద్యోగాలు (3,000 ప్రత్యక్ష, 5,000 పరోక్ష).
15. మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ - పల్నాడు - రూ.3,000 కోట్లు -- 2,000 ఉద్యోగాలు.
16. క్యాటర్‌పిల్లర్ ఇంక్. - శ్రీసిటీ, తిరుపతి - రూ.150 కోట్లు -- 80 ఉద్యోగాలు.
17. ఎంఏఎఫ్ క్లాతింగ్ ప్రైవేట్ లిమిటెడ్ -కుప్పం, చిత్తూరు - - రూ.215 కోట్లు - 2,560 ఉద్యోగాలు.
18. దాల్మియా సిమెంట్ - కడప - రూ.395.23 కోట్లు.
19. అగర్వాల్ ఫౌండ్రీస్ - నెల్లూరు - రూ.549 కోట్లు - 245 ఉద్యోగాలు.
20. శ్రీ వైభవ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ - నెల్లూరు - రూ.222.63 కోట్లు -- 300 ఉద్యోగాలు.
21. శ్రీ వసుధ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ - అనంతపురం - రూ.254.06 కోట్లు -- 350 ఉద్యోగాలు.
22. రావోక్స్ అగ్రిటెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ - చిత్తూరు - రూ.1,388.14 కోట్లు - 1,000 ఉద్యోగాలు.
23. కెల్లాగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ -- శ్రీ సిటీ, సత్యవేడు - రూ.211.70 కోట్లు - 30 ఉద్యోగాలు.
24. ఎపిటోమ్ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్ - నెల్లూరు - రూ.530.65 కోట్లు -- 238 ఉద్యోగాలు.
25. హిందుస్థాన్ కోకా-కోలా బెవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ -- విజయనగరం, తిరుపతి - రూ.1,127 కోట్లు -- 195 ఉద్యోగాలు.
26. గ్రాండ్ తిరుపతి హోటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- తిరుపతి - రూ.188.11 కోట్లు - 851 ఉద్యోగాలు.
27. సదరన్ గ్లోబ్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ - అమరావతి - రూ.167 కోట్లు - 600 ఉద్యోగాలు.
28. జేఎల్ అసోసియేట్స్ -- కడప - రూ.53.25 కోట్లు - 314 ఉద్యోగాలు.

## దుగరాజపట్నంలో భారీ షిప్‌యార్డ్.. రూ.15 వేల కోట్ల పెట్టుబడి!

- మొదటి పేజి తరువాయి

బల్క్ క్యారియర్లు, కంటైనర్ నౌకలు, ఎల్ఎన్‌జీ క్యారియర్లు, భారీ ప్రత్యేక నౌకలను ఇక్కడ నిర్మించేలా ప్రణాళిక రూపొందించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్‌లో సామర్థ్యాన్ని మరింత పెంచుకునే అవకాశం ఉంటుంది. దుగరాజపట్నంలో షిప్‌బిల్డింగ్-కమ్-పోర్ట్ క్లస్టర్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. టెక్నో-ఎకనామిక్ ఫీజిబిలిటీ రిపోర్ట్ ప్రకారం షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్ యార్డ్‌కు సుమారు రూ.29,254 కోట్లు, పోర్టు అభివృద్ధికి రూ.9,513 కోట్ల వ్యయం అవుతుందని అంచనా.

## పాకిస్థాన్‌లో మసీదుపై ఆత్మాహుతి దాడి.. 15 మంది మృతి

పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు మరోసారి రక్తపాతం సృష్టించారు. వాయవ్య పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్, కోహట్ నగరంలో శుక్రవారం ఓ మసీదును లక్ష్యంగా చేసుకుని ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. ఈ ఘోర ఘటనలో ఐదుగురు పోలీసు అధికారులతో సహా కనీసం 15 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 56 మంది తీవ్రంగా గాయపడ్డారు. పోలీసు కార్యాలయాల సముదాయానికి సమీపంలో ఉన్న మసీదులోకి ఓ ఉగ్రవాది పేలుడు పదార్థాలతో కూడిన వాహనంతో దూసుకెళ్లాడు. ఈ భారీ పేలుడు ధాటికి మసీదు కుప్పకూలగా, సమీపంలోని పోలీసు భవనం ప్రహరీ గోడ సైతం నేలమట్టమైంది. అనంతరం, తుపాకులతో సాయుధులైన మరో ఇద్దరు ఉగ్రవాదులు పోలీసు ప్రాంగణంలోకి చొరబడేందుకు ప్రయత్నించారు. అయితే, అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వెంటనే ఎదురుకాల్పులు జరపడంతో ఓ ఉగ్రవాది హతమయ్యాడు. గాయపడిన వారిలో అధికశాతం ప్రార్థనల కోసం వచ్చినవారేనని, వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. ఈ కిరాతక దాడిని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆ దేశ అధ్యక్షుడు ఆకాంక్షించారు.

పొరుగునే ఉన్న హంగూ జిల్లాలో గురువారం జరిగిన బాంబు దాడిలో ఆరుగురు సైనికులు మరణించిన మరుసటి రోజే ఈ దారుణం జరగడం కలకలం రేపుతోంది. ఇటీవల కాలంలో పాకిస్థానీ తాలిబన్లు (టీటీపీ) భద్రతా దళాలు, పౌరులను లక్ష్యంగా చేసుకుని దాడులను ముమ్మరం చేశారు. కాగా, తాజా దాడికి సంబంధించి ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత ప్రకటించలేదు.

## కేసీఆర్, హరీశ్ రావు భూములపై పూర్తి ఆధారాలు ఉన్నాయి

- మొదటి పేజి తరువాయి

పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. 2004 ఎన్నికల అఫిడవిట్‌లో కేవలం ఒక ఎకరం భూమి మాత్రమే ఉందని చూపించిన కేసీఆర్‌కు వందల కోట్ల విలువైన భూములు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. తమ భూముల కోసం వచ్చిన దళితులను నిలబెట్టి పసుపు నీళ్లు చల్లించిన చరిత్ర కేసీఆర్ కుటుంబానిదని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి హరీశ్ రావుపై కూడా పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. వట్టినాగులపల్లి భూమిపై హరీశ్ రావు మాటలు మార్చుతున్నారని, ట్రస్ట్ పేరిట భూములను దారి మళ్లించారని ఆరోపించారు. ఇరిగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో రంగనాయక్ సాగర్ ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న 13 ఎకరాల భూమిని డిలీట్ చేయించి, అతి తక్కువ ధరకు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. అంతేకాకుండా రూ. 5.40 కోట్ల ప్రభుత్వ నిధులతో ఆ ల్యాండ్‌కు ప్రయోజనం చేకూరేలా రోడ్డు వేయించుకున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమ వ్యాపార కుటుంబాలపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్ నేతలకు లేదన్న మంత్రి, ఈ భూ అక్రమాలకు సహకరించిన అధికారులు ఎంతటివారైనా సరే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, సిద్దిపేటలో ఆక్రమణకు గురైన భూముల్లో 'ఇందిరమ్మ టవర్స్' నిర్మిస్తామని స్పష్టం చేశారు.

### నౌకను ఢీకొట్టి మాపైనే నిందలా?..

## పాక్ తీరుపై మండిపడ్డ భారత్

- మొదటి పేజి తరువాయి

జారీ చేసిన అనంతరం ఆ దేశ ప్రతిస్పందన చూశాం. భారత్‌పై నిందలు వేసేందుకు చేసిన వారి ప్రయత్నాలన్నీ ముందస్తుగా ఊహించినవే. వారి ఆరోపణలను తిరస్కరిస్తున్నాం. ప్రమాదకర విన్యాసాలు, కసరత్తులు చేసి.. 1991లో భారత్-పాక్ చేసుకున్న ఒప్పందంలోని అంశాలను పాక్ ఉల్లఘించింది. సముద్రంలో ఢీకొనడాన్ని నిరోధించే అంతర్జాతీయ నిబంధనలను సైతం పాటించకుండా తీవ్ర ఉల్లంఘనలకు పాల్పడింది" అని జయస్వాల్ స్పష్టం చేశారు. అయితే, ఈ ఘటనలో భారత నౌకాదళానికి చెందిన యుద్ధనౌక ఐఎన్ఎస్ కోల్‌కతా (×చీూ ఖశీశ్రీన్ఖ్ఘు)కు పెద్దగా నష్టం జరగలేదని, ప్రస్తుతం సముద్రంలోనే ఉందన్నారు.

## రాయలసీమ పౌరుషం ఏమిటో చూపిస్తాం

- మొదటి పేజి తరువాయి

త్వరలోనే నూతన ప్రాంతీయ రాజకీయ పార్టీ రాబోతోందని మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి వెల్లడించారు. అనంతపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, టీడీపీ, వైసీపీ రెండూ కుటుంబ రాజకీయాలకే ప్రాధాన్యమిచ్చాయని... అసలైన రాయలసీమ పౌరుషాన్ని, ప్రాంతీయ సంక్షేమాన్ని కాపాడే బాధ్యతను తమ నూతన పార్టీ తీసుకుంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులవుతున్నా రెడ్డి కార్పొరేషన్‌ను ఎందుకు పునరుద్ధరించలేదని ఆయన నిలదీశారు. రాష్ట్ర విభజన అనంతరం సీమ ప్రాంతానికే చెందిన నాయకులు ముఖ్యమంత్రులుగా పనిచేసినప్పటికీ, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేశారని దుయ్యబట్టారు. చంద్రబాబు, జగన్ కుటుంబాలు కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయం చేస్తూ, సీమ నుంచి ప్రజల వలసలకు ప్రధాన కారణమయ్యారని ఆరోపించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే యువత భాగస్వామ్యంతో సీమను తిరిగి 'రతనాల సీమ'గా మారుస్తామని... అన్ని కులాలు, మతాల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని అన్నారు

# ఇళ్ల పట్టాలల బ్ధిదారులకు ఆహ్వాన పత్రాల అందజేత

**ముఖ్యమంత్రి చేతుల మీదుగా పట్టాల పంపిణీ - ఎమ్మెల్యే ఆదేశాలతో ఇంటింటికి ఆహ్వానం**

**మాజీ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ**

**విశాఖ తూర్పు,పెన్ పవర్, సెప్టెంబర్ 18**:రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శనివారం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరగనున్న 296, 388, 30 జీ.ఓ. రెగ్యులరైజేషన్ పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.ఇందులో భాగంగా విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు.ఆదేశాల మేరకు 13 వ వార్డు మాజీ కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ. వార్డు పరిధి పలు ప్రాంతాలను లబ్ధిదారులకు ఆహ్వాన పత్రాలను అందజేశారు.

లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి కార్యక్రమ వివరాలను తెలియజేసి ఆహ్వాన పత్రాలను అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బూత్ కన్వీనర్లు ఓసెట్టి పైడిరాజు,నెల్లి అప్పారావు, ఆర్.పి.శివ పార్వతి తదితరులు పాల్గొన్నారు.



# పెన్ పవర్

## ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం ।అనకాపల్లి। అల్లూరి జిల్లా

# ఏఎస్ఆర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక

**నీతి ఆయోగ్, ఐఐఎం విశాఖపట్నం, జిల్లా యంత్రాంగం భాగస్వామ్యంతో**



**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు, పెన్ పవర్, సెప్టెంబర్ 18**:అల్లూరి సీతారామరాజు జిల్లాను స్థానిక వనరులు, ప్రజల అవసరాలు, భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా సుస్థిర అభివృద్ధికి నమూనా జిల్లాగా తీర్చిదిద్దే దిశగా సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై ఉన్నతస్థాయి సంప్రదింపులు జరిగాయి. సెప్టెంబర్ 17న నిర్వహించిన సమావేశంలో జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు.జిల్లా కలెక్టర్ టి. నిశాంతి, నీతి ఆయోగ్ సభ్యులు డాక్టర్ బాలసుబ్రహ్మణియన్, కేంద్ర ప్రభుత్వ వివిధ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, ఐఐఎం విశాఖపట్నం ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు. నీతి ఆయోగ్ సహకారంతో ఐఐఎం విశాఖపట్నం నిర్వహించిన 'అభివృద్ధికి జిల్లానే కేంద్ర బిందువు' అనే అధ్యయనంలో చేసిన సూచనలను జిల్లాలో ఆచరణలోకి తీసుకురావడంపై ప్రధానంగా చర్చించారు. జిల్లాలో అధికంగా ఉన్న గిరిజన జనాభా, తూర్పు కనుమల భౌగోళిక పరిస్థితులు, విస్తరించి ఉన్న ఆవాసాలు, పర్యావరణ సున్నితత్వాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక అభివృద్ధి ప్రణాళిక అవసరమని అధ్యయనం సూచించింది. మౌలిక సదుపాయాలు, రవాణా, మార్కెట్ అనుసంధానం, ఆరోగ్య సేవలు, మానవ వనరుల అభివృద్ధి, పెట్టుబడులు, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చర్చించారు.జిల్లాలో ఆర్థిక కార్యకలాపాలు, ప్రభుత్వ సేవలను సమర్థంగా అందించేందుకు అభివృద్ధి కేంద్రాల అనుసంధాన విధానాన్ని అమలు చేసే అంశంపై చర్చించారు. పాడేరు, రంపచోడవరం, చింతూరు ప్రాంతాలను ప్రధాన అభివృద్ధి కేంద్రాలుగా తీర్చిదిద్దే అవకాశాన్ని పరిశీలించారు. మారుమూల ఆవాసాలకు చివరి మైలు వరకు ప్రభుత్వ సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు, మార్కెట్ అవకాశాలు చేరేలా రవాణా, సమాచార సౌకర్యాలను బలోపేతం చేయాలని ప్రతిపాదించారు.వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు, నిల్వ, శుద్ధి, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, బ్రాండింగ్, మార్కెట్ అనుసంధానాన్ని బలోపేతం చేయడంతో పాటు రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని చర్చించారు.అటవీ ఆధారిత జీవనోపాధిలో భాగంగా కలపేతర అటవీ ఉత్పత్తులకు స్థానికంగానే శుద్ధి, వర్గీకరణ, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, బ్రాండింగ్ ద్వారా అదనపు విలువ కల్పించి గిరిజనులకు అధిక ఆర్థిక ప్రయోజనం అందేలా చర్యలు చేపట్టే అంశాన్ని పరిశీలించారు.కాఫీ, ఆహార ఉత్పత్తుల శుద్ధి, అటవీ ఉత్పత్తుల విలువ జోడింపు, పర్యావరణహిత పర్యాటకం, డిజిటల్ సేవలు, పునరుత్పాదక ఇంధనం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు వంటి రంగాల్లో గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ అందించి స్థానిక ఉపాధి అవకాశాలతో అనుసంధానం చేయాలని చర్చించారు.అలాగే గుర్తించిన 17 వికసిత్ పంచాయతీలను నమూనా పంచాయతీలుగా అభివృద్ధి చేసి, ప్రభుత్వ పథకాల సమన్వయం, జీవనోపాధులు, డిజిటల్ పాలన తదితర అంశాల్లో నమూనా విధానాలను రూపొందించే అవకాశాన్ని పరిశీలించారు.రవాణా సౌకర్యాలను కేవలం రహదారుల నిర్మాణానికే పరిమితం చేయకుండా ప్రయాణ సమయం తగ్గించడం, సరుకు రవాణా వ్యయాన్ని తగ్గించడం, మార్కెట్ సౌకర్యాల ప్రాప్యత వంటి ఫలితాల ఆధారంగా అభివృద్ధి చేయాలని చర్చించారు.ఆరోగ్య రంగంలో ప్రాథమిక వైద్య సేవలు, సంచార వైద్య సేవలు, దూర వైద్య విధానం, మెరుగైన వైద్య రిఫరల్ వ్యవస్థలను అనుసంధానించి మారుమూల ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే అంశాన్ని పరిశీలించారు.పర్యాటక రంగంలో సందర్శకుల సంఖ్యతో పాటు వారు జిల్లాలో గడిపే సమయం, స్థానికంగా చేసే ఖర్చు, స్థానిక ఉపాధి, స్థానిక సంస్థలకు కలిగే ఆర్థిక ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి చేయాలని చర్చించారు.జిల్లా అభివృద్ధి కార్యక్రమాలను సమగ్రంగా అమలు చేసేందుకు ప్రభుత్వ శాఖల మధ్య బలమైన సమన్వయం అవసరమని సమావేశంలో పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు సమగ్ర నియంత్రణ కేంద్రం, ప్రత్యక్ష సమాచార పట్టిక వంటి సాంకేతిక వ్యవస్థలను ఏర్పాటు చేసే అంశాన్ని కూడా పరిశీలించారు.సమగ్ర జిల్లా అభివృద్ధి ప్రణాళిక, పాడేరు కేంద్రంగా అభివృద్ధి కేంద్రాల అనుసంధాన విధానం, వికసిత్ పంచాయతీల అభివృద్ధి, వ్యవసాయ--అటవీ ఉత్పత్తులకు విలువ జోడింపు, పర్యాటకం, నైపుణ్యాభివృద్ధి తదితర అంశాలపై తదుపరి కార్యాచరణ రూపొందించనున్నారు. నీతి ఆయోగ్, ఐఐఎం విశాఖపట్నం, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, జిల్లా యంత్రాంగం, ఇతర భాగస్వామ్య సంస్థల సమన్వయంతో ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లనున్నారు.

# వైసిపి విస్తృత స్థాయి సమావేశం విజయవంతం



**జనసంద్రంగా మారిన పాకలపాడు గ్రామం**

**వైయస్సార్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న మాజీ మంత్రులు బూడి, అమర్నాథ్, కురసాల**

**నర్సీపట్నం, పెన్ పవర్ (సెప్టెంబర్ 18)** :గొలుగొండ మండలం పాకలపాడులో వైయస్సార్ విగ్రహావిష్కరణ, నర్సీపట్నం నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అశేష జనవాహిని తరలివచ్చింది. మండుటెండను సైతం లెక్కచేయకుండా వైసిపి అభిమానులు ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికారు. డాన్సులు, వాయిద్యాలు, మంగళ హారతులతో మహిళలు ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాల నాయుడు, కురసాల కన్నబాబు జిల్లా నాయకులతో కలిసి వైయస్సార్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్ మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడు దోపిడీకి కేరాఫ్ అడ్రస్ గా మారారని విమర్శించారు. మాకవరపాలెం మండలం రాచపల్లిలో సుమారు 250 కోట్ల విలువైన భూములు కాజేసేందుకు అధికారులతో కలిసి స్కెచ్ వేశారని ఆరోపించారు. నియోజకవర్గంలో గ్రావెల్ నల్లరాయి తరలింపులో ఎ ఎం ఆర్ సంస్థతోపాటు ఏపీ టాక్స్ ను కూడా వసూలు చేస్తున్నారని అన్నారు. సామాన్య రైతు తన సొంత భూమిలో మట్టిని తన పొలంలో వేసుకునే పరిస్థితి ప్రస్తుతం లేదన్నారు. నాతవరం మండలంలో లేటరైట్ పేరుతో బాక్సైట్ తరలిస్తూ వేలకోట్లు దోచుకుంటున్నారని విమర్శించారు. స్పీకర్, రాజ్యసభ ఎంపీల అండతో కొంతమంది నేతలు పేట్రేగిపోతున్నారని, రేపు ప్రభుత్వం మారగానే వారందరికీ తగిన బుద్ధి చెబుతానని హెచ్చరించారు. అలా చేయలేకపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఆవేశంగా మాట్లాడారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ జిల్లాలో మండలాల పేర్లు తెలియని వ్యక్తి మనకి ఎంపీగా ఉండడం మన ఖర్మ అని అన్నారు. ఎంపీ సీఎం రమేష్ కు అచ్యుతాపురం మండలం తప్ప మరొక మండలం పేరు తెలియదని ఎద్దేవా చేశారు. అక్కడ గనులను దోచుకునేందుకే అధికారాన్ని వాడుతున్నారని విమర్శించారు. పగలు బిజెపితో, రాత్రిపూట టిడిపి తో అంట కాగే నేతలు ప్రజలకు ఎలాంటి సందేశమిస్తున్నారో చెప్పాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మద్యం ఏరులై పారుతుందని, ప్రజలకు త్రాగునీరు కరువైందని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబును వాటర్ మాన్ గా కాదని, క్వార్టర్ మ్యాన్ గా పిలవాలని వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ ఈరోజు సభకు వచ్చిన ప్రజాభిమానాన్ని చూస్తేనే నర్సీపట్నంలో గణేష్ కు ఉన్న పవర్ ఏంటో అర్థమవుతుందని ప్రశంసించారు. రానున్న స్థానిక ఎన్నికలలో ఇదే ఉత్సాహాన్ని చూపించి, పోటీ చేసే ప్రతి స్థానంలోనూ విజయం సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మాజీ ఎంపీ బి. సత్యవతి, మాజీ ఎమ్మెల్సీ వరదు కళ్యాణి, అనకాపల్లి పార్లమెంటు పరిశీలకురాలు శోభ హైమావతి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, ఈర్ల అనురాధ, అనకాపల్లి వైసిపి అధ్యక్షుడు బొడ్డేటి ప్రసాద్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి చింతకాయల సన్యాసిపాత్రుడు తదితరులు పాల్గొన్నారు.



# పల్లివీధిలో భక్తిశ్రద్ధలతో వినాయక పూజలు

**ములగాడ, పెన్ పవర్, సెప్టెంబర్ 19** :61 వ వార్డు పల్లివీధి స్థానిక యువకులు ఏర్పా టు చేసిన వినాయక మండపం వద్ద శుక్ర వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో సీఐ నర్సింహా, పొలిరెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూ జలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహ కులు వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, భక్తులు పాల్గొన్నారు.



# రోడ్డు పక్కన విషం.. అధికారుల నిర్లక్ష్యం.

- చింతపల్లిలో బహిరంగంగా వ్యవసాయ రసాయనాల పారవేత.
- ప్రజలు, మూగజీవాల ప్రాణాలతో చెలగాటం.
- నిబంధనలు గాలికి.. కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్.

**చింతపల్లి పవర్ సెప్టెంబర్ 18.**వ్యవసాయానికి ఉపయోగించాల్సిన రసాయనాలు, జీవ ఎరువులు ఇప్పుడు మూగజీవాలకు, ప్రజలకు ప్రాణసంకటంగా మారుతున్నాయి. అన్నదాతలకు అందాల్సిన వ్యవసాయ మందులు వృథాగా చెత్తలపాలయ్యాయి. పంటలను కాపాడాల్సిన రసాయనాలు ఇప్పుడు పచ్చని మన్యంలో ప్రజల ప్రాణాలకు ముప్పుగా పరిణమించాయి. రైతు భరోసా కేంద్రాల్లో (ఆర్బీకే) పురుగు మందులు కావాలని రైతులు అడిగితే 'స్టాక్ లేవు' అని చెప్పే అధికారులు, అవే ప్రభుత్వ మందులను విచ్చలవిడిగా చెత్తకుప్పల్లో పారేయడం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో, కాఫీ పల్పింగ్ యూనిట్ ఎదురుగా టేకులవీధికి వెళ్లే ప్రధాన మార్గంలో అధికారుల నిర్లక్ష్యపు బాగోతం వెలుగుచూసింది. రోడ్డు పక్కన పచ్చని చెట్ల పొదల్లో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన ద్రవ రూప జీవన ఎరువుల (ఫాస్ఫరస్ సాల్యుబిలైజింగ్ బ్యాక్టీరియా) బాటిళ్లతో పాటు, ఇతర ప్రమాదకరమైన వ్యవసాయ రసాయనాల ప్యాకెట్లను గుర్తుతెలియని వ్యక్తులు కుప్పలుగా పారవేశారు. రైతులు ఎంతో ఆశతో ఆర్బీకేల చుట్టూ తిరిగితే లేవన్న మందులు.. ఇలా గుట్టలు గుట్టలుగా పడి ఉండటం పట్ల సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో ఎటు చూసినా వ్యవసాయ రసాయనాలు కుప్పలు కుప్పలుగా పడి ఉండటంతో అటుగా వెళ్లే పాదచారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ?అధికారుల బాధ్యతారాహిత్యం వల్ల అమాయకుల ప్రాణాలకు మూగ జంతువులకు తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నిత్యం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు, సమీపంలోని పాఠశాలలకు వెళ్లే వందలాది మంది విద్యార్థులతో పాటు, స్థానికులు, గిరిజన రైతులు రాకపోకలకు ప్రధానంగా ఇదే దారిని వినియోగిస్తుంటారు. ఆడుకుంటూ వెళ్లే చిన్నపిల్లలు ఆకర్షణీయంగా ఉన్న ఈ రసాయన బాటిళ్లను ముట్టుకున్నా, ప్రమాదవశాత్తూ వాటిని తెరిచినా అందులోని విషపూరితమైన అవశేషాలు వారి చేతులకు అంటి తీవ్రమైన చర్మ వ్యాధులు, శ్వాసకోశ ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది. మరోవైపు చెత్తకుప్పల వద్దకు మేత కోసం వచ్చే పశువులు, ఇతర మూగజీవాలు ఈ రసాయనాలను పొరపాటున తింటే ప్రాణాలు కోల్పోవడం ఖాయం. పర్యావరణపరంగా ఎంతో సున్నితమైన మన్యంలో ఆరుబయట ఇలా విషాన్ని వదిలేయడం వల్ల వర్షపు నీటితో పాటు నేలలోకి ఇంకిపోయి భూగర్భ జలాలు సైతం కలుషితం అవుతున్నాయి. ?వాస్తవానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. గడువు ముగిసిన (ఎక్స్‌పైర్ అయిన) లేదా మిగిలిపోయిన ప్రభుత్వ పురుగుమందుల నిల్వలను సురక్షిత ల్యాండ్‌ఫిల్స్ కు తరలించి ప్రత్యేక పద్ధతిలో శాస్త్రీయంగా నిర్వీర్యం చేయాలి. కానీ, ఆ కనీస నిబంధనలను సైతం అధికారులు గాలికి వదిలేశారు. బహిరంగంగా ఇలా పారవేయడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్లే వ్యవసాయ మందులు ఇలా పక్కదోవ పట్టి చెత్తకుప్పలకు చేరుతున్నాయని మండిపడుతున్నారు. ఇప్పటికైనా యంత్రాంగం నిద్రమత్తు వీడి తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆరుబయట పారవేసిన ఈ రసాయనాలను వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలని, ప్రజలు, మూగజీవాల ప్రాణాలతో చెలగాటమాడుతున్న బాధ్యులైన అధికారులను గుర్తించి వారిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



# మొంజగూడలో పాఠశాల ఏర్పాటుకు కలెక్టర్ కు వినతి





- పాఠశాల భవనం లేక పిల్లల చదువుకై టార్పాలిన్ షెడ్డును శ్రమదానంతో నిర్మించిన గ్రామస్తులు.
- మొంజాగూడ ఎన్ఆర్ఎస్టిసి పాఠశాలలో చదువుతున్న 26 మంది విద్యార్థులు.
- గ్రామంలో శాశ్వత పాఠశాల మంజూరు చేసి, పర్మినెంట్ ఉపాధ్యాయుని నియమించాలి.
- అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన సంఘం ఉపాధ్యక్షుడు, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ కొర్ర త్రినాథ్.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబరు 18.**అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని మారుమూల లక్ష్మీపురం పంచాయతీలో గల మొంజాగూడ గ్రామంలో శాశ్వత పాఠశాల మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ టీ నిశాంతికు వినతి పత్రాన్ని సమర్పించినట్లు అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ కొర్ర త్రినాథ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల చదువుకై తల్లిదండ్రులు గ్రామస్తులు ఒక ప్రత్యేక టార్పాలిన్ షెడ్డును శ్రమదానంతో నిర్మించారన్నారు. గ్రామంలో పిల్లల తల్లిదండ్రులు విద్యాశాఖకు సహకరిస్తూ గ్రామస్తులే తమ స్థలాన్ని కేటాయించి, చందాలు ఎత్తి చెరో కొంత డబ్బును పోగు చేసుకుని టార్పాలిన్, వెదురు కర్రలు తీసుకొచ్చి షెడ్డు నిర్మాణం చేపట్టారన్నారు. గ్రామంలో ప్రభుత్వం తాత్కాలికంగా ఎన్ ఆర్ ఎస్ టి సి ( నాన్ రెసిడెన్షియల్ స్పెషల్ ట్రైనింగ్ సెంటర్) ను ఏర్పాటు చేశారని, అయితే గ్రామంలో మొదటి సారి పాఠశాల రావటం పిల్లల తల్లిదండ్రులకు గ్రామస్తులకు ఎంతో ఉత్సాహనీ నిచ్చిందన్నారు. మొంజగూడ గ్రామంలో సుమారు 28 కుటుంబాలకు గాను సుమారు 126 మంది జనాభా కలిగి ఉన్నారన్నారని, గ్రామంలో ఎన్ ఆర్ ఎస్ టి సి కాకుండా శాశ్వత పాఠశాల ఏర్పాటు చేయాలని, 26 మంది విద్యార్థులు చదువుకుంటున్న పరిస్థితుల్లో శాశ్వత పాఠశాల మంజూరు చేయాలని పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తుల తరుపున ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తమ పిల్లలు వేరే ఇతర గ్రామంలో వెళ్లి చదువుకోవడానికి గ్రామ సరిహద్దుల్లో పెద్ద గెడ్డ ప్రవహిస్తున్నందున, అవి తమ పిల్లల చదువుకు అవరోధంగా ఉండటం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలో తాత్కాలిక పాఠశాల కాకుండా శాశ్వత పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం మొంజగూడ గ్రామంలో శాశ్వత పాఠశాలను ఏర్పాటు చేస్తే పాఠశాల భవన నిర్మాణానానికి ఉచితంగా గ్రామస్తులు స్థలాన్ని కేటాయిస్తామని పిల్లల తల్లిదండ్రులు తెలిపారు. తమ పిల్లల భవిష్యత్తు కన్నా తమకు ఏది గొప్పది కాదని గ్రామస్తులు తెలిపారు. కాగా ఈ విషయమై సంబంధిత అధికారుల ద్వారా నివేదిక కలెక్టర్ కోరినట్లు త్రినాధ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వి సుబ్బారావు, వి తిరుపతి, వి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డ్ లో ఫ్రై డే డ్రై డే కార్యక్రమం



**గాజువాక ;పెన్ పవర్ ,సెప్టెంబర్ 18** జీవీఎంసీ 66వ వార్డు లో ప్రతి నెల మూడవ శుక్రవారం జరిగే ఫ్రైడే-డ్రై డే, జై స్వర్ణాంధ్ర-జై స్వచ్ఛంధ్ర ప్రాంతాల పరిశుభ్రతపై, ప్లాస్టిక్ నివారణ, మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . అజీమా బాద్ ప్రాంతంలో ప్రతి ఒక్కరూ ఇంట్లో, వేస్ట్, తడి చెత్త పొడి చెత్త పై ప్రతి ఒక్కరు ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. జీవీఎంసీ ఎస్ఎస్ , వార్డు శానిటరీ ఇన్స్పెక్టర్, సచివాలయం వెల్ఫేర్, ఏఎన్ఎంలు, మలేరియా డిపార్ట్మెంట్ అధికారులు ,వార్డు నాయకులు గోమాడ వాసు, మహమ్మద్ రఫీ, మహమ్మద్ హాఫీజ్, మహమ్మద్ భాషా, లక్కోజి లక్ష్మణరావు, బుజ్జి , ప్రకాష్, ఆన్సర్ వల్లి అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు,

## దాలిగుమ్మడిలో వినాయక చవితి సందర్భంగా భారీ అన్నసంతర్పణ.

- అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు పాంగి అనిల్ మాజీ సర్పంచ్ పూర్ణిమ



**హుకుంపేట పెన్ పవర్ సెప్టెంబర్ 18 :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం దాలిగుమ్మడి గ్రామంలో.వినాయక చవితి వేడుకల్లో భారీ అన్నదానం చేశారు హుకుంపేట మండలం దాలిగుమ్మడి గ్రామంలో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో హుకుంపేట మండల వైసీపీ అధ్యక్షుడు పాంగి అనిల్, హుకుంపేట పంచాయతీ మాజీ సర్పంచ్ సమిడా వెంకట పూర్ణిమ, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ మహిళలు పాల్గొని భక్తులకు, గ్రామస్థులకు అన్నప్రసాదాన్ని అందించారు అన్నదానం మహాదానం అనే భావనతో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామంలోఉన్న ప్రజలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు సేవా స్ఫూర్తిని చాటిచెప్పింది.విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి కృప ప్రతి ఒక్కరి కుటుంబంపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. దాలిగుమ్మడి హుకుంపేట అన్నదానం అన్నప్రసాదం పాంగిఅనిల్ వెంకటపూర్ణిమ మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## మన అంగన్వాడి - మన బాధ్యత.

- మహిళ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమం నిర్వహణ.
- సిడిపిఓ సిహెచ్. శ్రీదేవి.



**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 18.** 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాల నిర్వహణకు అంగన్వాడీ కేంద్రాలు వేదిక కానున్నాయని సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఈనెల తొమ్మిది నుండి అక్టోబర్ 8వ తేదీ వరకు ఈ కార్యక్రమాల నిర్వహణ ఉంటుందన్నారు. మన అంగన్వాడీ మన బాధ్యత అనే నినాదంతో ఈ కార్యక్రమం జరగనున్నట్లు ఆమె తెలిపారు. దీనిలో భాగంగా థీమ్ 1. ఆహార వైవిధ్యం మరియు తగినంత ప్రోటీన్. థీమ్ 2. అంగన్వాడీ కేంద్రం వద్ద తాజా వేడి భోజనం. థీమ్ 3. సమాజ భాగస్వామ్యం, జవాబు దారితనం. థీమ్ 4. పోషణ మరియు బాల్య వికాసానికి ప్రారంభ ప్రేరణ. థీమ్ 5. ప్రధానమంత్రి మాతృ వందన యోజన కార్యక్రమాలు నిర్వహించాలని పిఓ ఆదేశాలు ఇచ్చారన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు గర్భిణీలకు సరైన ఆహారం తీసుకుంటే పుట్టే బిడ్డల ఆరోగ్యంగా ఉంటారన్నారు, పిల్లలు నాణ్యమైన ఆహారం తీసుకుంటే రోగాలకు దూరంగా ఉంటారన్నారు అలాగే వారి భవిష్యత్తు ఆహ్లాదకరంగా సాగుతుందన్నారు. సమతుల ఆహారం తింటే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ పిల్లలు ఎలాంటి ఆహార పదార్థాలు తీసుకోవాలో అలాగే ఏడు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు పోషకాహారం, ప్రేమతో కూడిన సంరక్షణ, మెదడును చైతన్యపరిచే ఆటపాటలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ఈ పోషణ మాసం ఉత్సవాలు లక్ష్యం దిశగా కార్యక్రమాలు రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా భీమసింగి సెక్టార్ గురుసింగి అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ మా కార్యక్రమం నిర్వహించి థీమ్ 2 లో ఉన్న విధంగా అంగన్వాడీ కేంద్రం వద్ద తాజా వీడి భోజనం అనే అంశం పైన సెక్టార్ సూపర్వైజర్ డి జయ భారతి తల్లులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలకు సీమంతాలు చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో తల్లులు అంగన్వాడీ కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పిల్లల భవిష్యత్తుకు మూడు పునాదులు

**ఆరిలోవలో 9వ జాతీయ పోషణ మాసం వేడుకలు**



**విశాఖ తూర్పు,పెన్ పవర్, సెప్టెంబర్ 18**: కేంద్ర మహిళా,శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 9వ జాతీయ పోషణ మాసం కార్యక్రమాన్న శుక్రవారం నిర్వహించారు. జీవీఎంసీ 16వ వార్డు ఆరిలోవ అన్న క్యాంటీన్ సమీప అంగన్వాడీ కేంద్రంలో 4 నుంచి 8 వరకు కేంద్రాల ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. సమతుల్య ఆహారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరించారు. ఈ ఏడాది 'పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు సరైన పునాది' నినాదంతో పోషణ మాసం జరుపుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోషకాహారం, ప్రేమతో కూడిన సంరక్షణ, మెదడును చైతన్యపరిచే ఆటపాటలు అనే మూడూ పిల్లల ఎదుగుదలకు కీలకమన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు ఆర్ పి లు పాల్గొన్నారు.

## ఈనెల 18, 19,20 తేదీలలో భారీ వర్షాలు పడే అవకాశం ఉంది.



**చింతపల్లి ఆర్ ఏ ఆర్ ఎస్ ఏ డి ఆర్ ఆదిలక్ష్మి.**

**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 18.** ఈనెల 18 నుండి 20 తేదీలలో భారీ వర్షాల ప్రభావం ఉండే అవకాశం ఉందని స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం అసోసియేట్ డైరెక్టర్ఆఫ్ రెసర్చ్, వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ డి ఆదిలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వరి పత్తి మొక్కజొన్న తదితర పంటల్లో నీరు నిల్వ ఉండకుండా ఆదరణపు నీటిని వెంటనే బయటకు పంపాలన్నారు భారీ వర్షాల సమయంలో ఎరువులు కలుపు మందులు మరియు పురుగుల మందులు పిచికారి వాయిదా వేయాలన్నారు. ఉరుములు మెరుపులు ఈదురు గాలుల సమయంలో వ్యవసాయ పనులను నిలిపివేసి రైతులందరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ఆమె సూచించారు.

## విద్యార్థుల ప్రగతిపై తలిదండ్రుల సమావేశం

- తల్లిదండ్రులు సూచనలు సలహాలు పాటిస్తామన్నా పాఠశాల యాజమన్యం.
- శారదకేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ చెండా మత్స్యరాజు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబరు 18.** మండల కేంద్రంలో గల శారద నికేతన్ పాఠశాలలో విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించినట్లు శారదానికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ మత్స్యరాజు తెలిపారు. శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులకు సమావేశంలో ఎఫ్ ఏ -1 ఎగ్జామ్స్ అనంతరం విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టు పాఠశాల నిబంధనల ప్రకారం మూడు నెలలకు ఒకసారి పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేయటం అనవాయితీగా జరుపు కొంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఎఫ్ఏ1 ఎగ్జామ్స్ ప్రోగ్రెస్ రిపోర్ట్ పేరెంట్స్ కు ఇచ్చి వారి చేత సంతకం చేయించి, విద్యార్థి ఒక్క ప్రతిభను గుర్తించి పేరెంట్స్ నుండి సలహా సూచనలు ఈ సమావేశంలో స్వీకరించటం జరిగిందన్నారు. పేరెంట్స్ చెప్పిన పలు సూచనలను వీలైన మేరకు అధిగమిస్తామని ప్రిన్సిపాల్ హామీ ఇచ్చారు. ప్రతి విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని చక్కటి విద్య అందించడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు. ఇంట్లో వచ్చిన విద్యార్థులకు తల్లితండ్రులు గమనిస్తూ ఉండాలని, పాఠశాలలు ఉపాధ్యాయులు ఇచ్చినటువంటి హోంవర్క్ చేస్తున్నారా లేదా అని ప్రశ్నిస్తూ హోంవర్క్ చేసే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. పాఠశాలకు వస్తె ఉపాధ్యాయులు బాధ్యత ఎంత ఉంటుందో ఇంట్లో ఉన్నప్పుడు విద్యార్థుల బాధ్యత తల్లిదండ్రుల మీద ఎక్కువ ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఎస్. దోన్ను, సిబ్బంది కె. నరసయ్య, పాఠశాల కమిటీ సభ్యులు పేరెంట్స్ ఎం. అనీల్ కుమార్, తిరుపతి వి సురేష్ కుమార్, ఎస్ ఈశ్వరి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో వైసీపీ కార్యకర్తల చేరిక అవాస్తవం.



- అసలు వారు వైసీపీ కార్యకర్తలే కారు.
- బలపం తాజా మాజీ సర్పంచ్ కుర్ర రమేష్ నాయుడు, ఎంపీటీసీ బచ్చలి మచ్చమ్మ, వైకాపా నాయకుడు బాబురావు.

**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 18.** బలపం పంచాయితీ లో వైసీపీ కార్యకర్తలు 400 మంది జనసేన పార్టీలో చేరినట్లు పత్రికలలో వచ్చిన వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు వైకాపా తాజా మాజీ సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు, ఎంపీటీసీ బచ్చలి మచ్చమ్మ బాబురావు తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కప్ప గొంది, రాళ్ల గడ్డ, జోహార్ జి కొత్తూరు గ్రామాల నుండి 400 మంది వైసీపీ కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు అనడం సిగ్గుచేటు అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో తిరిగిన వారు ఇవాళ వైసీపీ కార్యకర్తలను చెప్పుకోవడం దుర్మార్గం అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి రెబల్ అభ్యర్థిగా పోటీ చేసిన వ్యక్తికి సపోర్ట్ చేసిన వారు వైసీపీ నాయకులు ఎలా అవుతారని వాళ్ళు ప్రశ్నించారు. జనసేన పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకొని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఇటువంటి తప్పుడు ప్రకటనలు చేయడం జనసేన నాయకులకు పరిపాటిగా మారిందని వైసిపి నాయకులు, కార్యకర్తలు ఎప్పుడు అధినాయకుడు మాటకే కట్టు బడి ఉంటారన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వలేదని అక్కస్తో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవిచూసిన మీకు వైకాపా పార్టీని విమర్శించే అర్హత లేదన్నారు. కండువాలు కప్పి జనసేన పార్టీలో ఆహ్వానించిన కార్యకర్తలు ఏనాడు వైసిపి జెండాలు మోయలేదన్నారు. వైసీపీ కార్యకర్తలు గానీ నాయకులు గానీ నిజాయితీతో నిబద్ధతతో పనిచేస్తారన్నారు. వైసీపీ అధినాయకుడు జగన్మోహన్ రెడ్డి కోసం ఒక సైనికుడిలా పనిచేస్తారన్నారు. ఇకనైనా ఇటువంటి తప్పుడు ప్రకటనలు చేయడం మానుకోవాలని వారు హితవుపలికారు.

## భక్తిశ్రద్ధలతో అనుపు ఉత్సవం.

- హుకుంపేట వెటర్నరీ హాస్పిటల్. వీధిలో.కొలువైన వినాయకుడిని భారీ ఊరేగింపు మరియు నిమజ్జనం.



**హుకుంపేట పెన్ పవర్ సెప్టెంబర్18 :** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండల కేంద్రంలో వెటర్నరీ హాస్పిటల్ వీధిలో కొలువైన వినాయకుడికి భారీ ఊరేగింపు మరియు నిమజ్జనం జరిగింది కొలువైన ప్రతిరోజు గ్రామంలో ప్రతి ఒక్కరి కోసం పూజలు నిర్వహించిన భక్తులు గ్రామం శాంతియుతంగా ఉండాలని సుఖసంతోషంగా ప్రజలందరూ ఉండాలని మండప నిర్వాహకులు ప్రతిరోజు పూజలు నిర్వహించామని తెలియజేశారు అంతేకాకుండా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఐదు రోజులు వినాయకుని పూజలు నిర్వహించారు. పాడిపంటలు సక్రమంగా అందాలని వాతావరణం రైతులకు అనుకూలించాలని ఆ విఘ్నేశ్వరుని ప్రార్థించామని వారు అన్నారు. అనంతరం భారీగా ఊరేగింపు నిర్వహించి బాణా సంచా తో గిరిజన సంప్రదాయ దింసా నృత్యంతో యువకులు ఆనందంతో గణపతి బప్పా మోరియా అంటూ వినాయక ఊరేగింపు ఘనంగా నిర్వహించి అనుకుని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు

## టెక్నికల్ నైపుణ్యాలపై విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన

**ఆర్ఐటీఐ కళాశాలను సందర్శించిన జీటీడబ్ల్యూఏఎస్ విద్యార్థులు**







**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 18**:గూడెంకొత్తవీధి మండలం రింతాడలోని జీటీడబ్ల్యూఏఎస్ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థులు పారిశ్రామిక సందర్శనలో భాగంగా చింతపల్లిలోని ఆర్ఐటీఐ కళాశాలను సందర్శించారు. పాఠశాలలోని ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్ ట్రేడ్స్కు చెందిన లెవల్--1, లెవల్--2 విద్యార్థులు ఈ సందర్శనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ ట్రేడ్స్కు సంబంధించిన వివిధ పరికరాలు, సాంకేతిక అంశాలు, ప్రాయోగిక విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించడం ద్వారా విలువైన ప్రాయోగిక జ్ఞానాన్ని పొందారు.పాఠశాల హెచ్ఎం కే. సుమిత్ర విద్యార్థులను ప్రోత్సహించారు. వొకేషనల్ ట్రైనర్లు టీ. మాధవి లోవా, టీ. హర్షవర్ధిని పారిశ్రామిక సందర్శన ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఇలాంటి సందర్శనల ద్వారా ట్రేడ్కు సంబంధించిన ప్రాయోగిక నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం, భవిష్యత్ ఉపాధి అవకాశాలపై అవగాహన పెరుగుతుందని తెలిపారు.కార్యక్రమాన్ని బి.బి.ఆర్. నాయుడు (వీసీ) సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ పారిశ్రామిక సందర్శన విద్యార్థుల్లో వృత్తి విద్యపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, సాంకేతిక మరియు ప్రాయోగిక నైపుణ్యాల అభివృద్ధికి దోహదపడింది.

# ఏపీఈపీడీసీఎల్ అధికారుల సమన్వయంతో సేవా సేతు

## పీఎం సూర్య ఘర్ పథకంపై అవగాహన

**నర్సీపట్నం, పెన్ పవర్ (సెప్టెంబర్ 18)** :కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పీఎం సూర్య ఘర్--సేవా సేతు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీఈపీడీసీఎల్ అధికారుల సమన్వయంతో ప్రమోద్ నాయుడు ప్రైవేట్ లిమిటెడ్, రెడీ ఎవర్ ఎనర్జీ సొల్యూషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఈపీడీసీఎల్ డివిజనల్ ఇంజనీర్ త్రినాథరావు, అసిస్టెంట్ ఇంజనీర్ విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రమోద్ నాయుడు ప్రైవేట్ లిమిటెడ్ తరఫున సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రమోద్ నాయుడు, కొండ్రుపు నాయుడు, రెడీ ఎవర్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రతినిధులు, సంస్థ ఉద్యోగులు, సౌర విద్యుత్ సాంకేతిక బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏపీఈపీడీసీఎల్ అధికారులు మాట్లాడుతూ అర్హత కలిగిన గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇంటి పైకప్పుపై ఆన్‌గ్రిడ్ సౌర విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుని, అమల్లో ఉన్న ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం పొందవచ్చని తెలిపారు. అర్హులైన గృహ వినియోగదారులకు ఒక కిలోవాట్ సౌర విద్యుత్ వ్యవస్థకు రూ.30 వేలు, రెండు కిలోవాట్లకు రూ.60 వేలు, మూడు కిలోవాట్లు లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యానికి గరిష్ఠంగా రూ.78 వేల వరకు కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ పొందే అవకాశం ఉందని వివరించారు. ప్రమోద్ నాయుడు ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రమోద్ నాయుడు మాట్లాడుతూ పీఎం సూర్య




ఘర్ పథకాన్ని ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి చేరువ చేయడమే సేవా సేతు కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. పథకం నమోదు, విద్యుత్ బిల్లు పరిశీలన, ఉచిత ప్రాథమిక స్థల పరిశీలన, ఇంటి పైకప్పు పరిశీలన, సరైన సౌర విద్యుత్ సామర్థ్యం ఎంపిక, బ్యాంకు రుణ మార్గదర్శకత్వం, నాణ్యమైన ఏర్పాటు, నెట్ మీటరింగ్, సబ్సిడీ ప్రక్రియపై వినియోగదారులకు అవసరమైన సహాయం అందిస్తున్నామని తెలిపారు. సౌర విద్యుత్ వ్యవస్థ ద్వారా కుటుంబాల నెలవారీ విద్యుత్ బిల్లును తగ్గించుకోవడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రజలకు పీఎం సూర్య ఘర్ పథకానికి సంబంధించిన అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు. దరఖాస్తు విధానం, అవసరమైన పత్రాలు, సౌర విద్యుత్ వ్యవస్థ ప్రయోజనాలు, సాంకేతిక ప్రమాణాలు, భద్రత, నెట్ మీటరింగ్, సబ్సిడీ ప్రక్రియపై వివరించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ఏపీఈపీడీసీఎల్ డీఈ, ఏఈడీఈ త్రినాథరావు, ఏఈ, విద్యుత్ శాఖ సిబ్బంది, కొండ్రుపు నాయుడు, సంస్థ ఉద్యోగులకు ప్రమోద్ నాయుడు ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రమోద్ నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా చింతపల్లి కమ్యూనిటీనూతన భవన ప్రారంభోత్సవం.

- రూ.48 లక్షల నిధులతో నిర్మాణం.
- శాశ్వత, ప్రజా ప్రయోజనాలకోసం నిధుల కేటాయింపు.
- హామీ నెరవేర్చానన్న ఎంపీ తనుజా రాణి.




**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 18.**చింతపల్లి మండల కేంద్రంలో ఎంపీ నిధులతో సకల హంగులతో నిర్మించిన నూతన కమ్యూనిటీ భవన ప్రారంభోత్సవం శుక్రవారం అట్టహాసంగా జరిగింది. స్థానిక ఎంపీపీ కోరాబు అనుషా దేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్యల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు అరకు ఎంపీ గుమ్మా తనుజా రాణి, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు ముఖ్య అతిథులుగా హాజరై భవనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. మొత్తం రూ.48 లక్షల అంచనా వ్యయంతో ఈ భవనాన్ని పూర్తి చేశారు. ఇందులో ప్రధాన భవన నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ.39.90 లక్షలు వెచ్చించగా, భవనానికి అవసరమైన టైల్స్, సీసీ రోడ్డు నిర్మాణానికి మండల పరిషత్ నిధుల నుంచి రూ.8 లక్షలు కేటాయించారు. ఈ సందర్భంగా ఎంపీ తనుజా రాణి మాట్లాడుతూ గత ఎన్నికల ప్రచార సమయంలో తాను చింతపల్లికి వచ్చినప్పుడు, స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, ఇతర నేతలు ఒక కళ్యాణ మండపం లేదా కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం తన ఎంపీ నిధుల నుంచి దాదాపు 40 లక్షల రూపాయలు కేటాయించానని, ఈరోజు ఆ భవనం పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రావడం చాలా సంతోషంగా ఉందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ కమ్యూనిటీ భవనాన్ని కేవలం వివాహాలు, ఇతర శుభకార్యాల కోసమే కాకుండా భారీ వర్షాలు, విపత్తులు వచ్చినప్పుడు స్థానికులకు ఆశ్రయం కల్పించే ఒక శాశ్వత భవనంగా ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. నిర్మాణ పనులు పూర్తి కావడంతో ఇకపై భవన నిర్వహణ బాధ్యతలను స్థానిక మండల పరిషత్ అధికారులు, సంబంధిత స్థానిక యంత్రాంగం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మితో పాటు ఏఎంసి చైర్మన్ కిల్లో ఊర్మిళ, కొయ్యూరు, జికె వీధి మండలాల ఎంపీపీలు బడుగు రమేష్, బోయిన కుమారి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు దాసరి ధారలక్ష్మి, చిందాడ జయలక్ష్మి, కో-ఆప్షన్ మెంబర్ షేక్ నజర్ వల్లి, కూటమి నాయకులు తెదేపా మండల అధ్యక్షుడు కిల్లో పూర్ణచంద్రరావు, వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి గణబాబు, వైసిపి రైతు విభాగం జిల్లా కార్యదర్శి భూసరి కృష్ణ, ఏఎంసి డైరెక్టర్లు పెద్దిరెడ్ల బేతాళుడు, సేవ ఈశ్వరమ్మ, వైసిపి నాయకులు పరమేశ్వరరావు, అలాగే స్థానిక ఎంపీడీవో లాలం సీతయ్య, ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ రూరల్ ఇరిగేషన్ కార్పొరేషన్ ఈఈ బి. ప్రభాకర్ రెడ్డి, ఏఈ సి.పి. రాజశేఖర్, భవన కాంట్రాక్టర్ కే సూరిబాబు ఇతర పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో ఘనంగా 'ఆశీర్వాద దీపం'

ప్రధాని మోదీకి దీపాలు వెలిగించి పుట్టిన రోజు శుభాకాంక్షల వెల్లువ.



**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 18.** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో మంగళవారం 'ఆశీర్వాద దీపం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. "మన ప్రధానమంత్రికి మన ఆశీర్వాదం" పేరిట చేపట్టిన ఈ వేడుకల్లో బీజేపీ శ్రేణులతో పాటు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశ సేవకే అంకితమైన ప్రధానికి ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ మహిళలు, కార్యకర్తలు సామూహికంగా దీపాలు వెలిగించి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ?బీజేపీ మండల అధ్యక్షులు సాగిన బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జైతి ప్రభాకర్, జిల్లా ఐటీ కన్వీనర్ పండ ఈశ్వర్ రావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కదుళ్ల శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. అలాగే పార్టీ మండల ఉపాధ్యక్షులు సాగిన నరేంద్ర ప్రసాద్, యువమోర్చా అధ్యక్షులు దేపూరి సోమలింగం, ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఇండిగా శివ, మండల కార్యదర్శి మాతే లక్ష్మణ రావు, సీనియర్ నాయకులు పాడి సోమలింగం తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీకేవీధిలో ఘనంగా అన్న సమారాధన




**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 18**:గూడెంకొత్తవీధి మండల కేంద్రంలోని శ్రీ వరసిద్ధి సంపత్ వినాయక ఆలయంలో గణేష్ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా అన్న సమారాధన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గూడెంకొత్తవీధి సీఐ సుధాకర్, ఎస్సై సురేష్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్న సమారాధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి తరలివచ్చిన భక్తులకు కమిటీ సభ్యులు అన్నప్రసాదాన్ని అందించారు. అన్న సమారాధన కార్యక్రమానికి మండల తహసీల్దార్ హెచ్. అన్నాజీరావు, ఎంపీడీవో బి.హెచ్.వి. రమణబాబు, మండల వ్యవసాయ అధికారి సురేష్‌తో పాటు పలువురు మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పైల శ్రీనివాసరావు, స్వామి నరసింహాచారి, సత్యనారాయణ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి.

# శిలాఫలకమే..వివాదాలకు తొలి మెట్టు.

- చింతపల్లి కమ్యూనిటీ భవన ప్రారంభోత్సవంలో అధికారుల నిర్లక్ష్యం.
- తప్పుల తడకగా శిలాఫలకం.
- మాజీ సర్పంచ్‌కు దక్కని చోటు, గాలికి ప్రొటోకాల్ నిబంధనలు.
- మండిపడుతున్న కూటమి నేతలు, స్థానికులు.

**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 18.**సమస్యల పరిష్కారంలోనే కాదు.. కనీసం అభివృద్ధి పనుల శిలాఫలకాల ఏర్పాటులోనూ అధికారుల నిర్లక్ష్యం, డొల్లతనం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. చింతపల్లి మండల కేంద్రంలో శుక్రవారం అట్టహాసంగా ప్రారంభించిన కమ్యూనిటీ భవనం శిలాఫలకం ఇప్పుడు తీవ్ర వివాదాలకు తావిస్తోంది. ఒకవైపు అక్షర దోషాలు, మరోవైపు ప్రొటోకాల్ ఉల్లంఘనలు.. వీటికి తోడు భవన మంజూరుకు కృషి చేసిన మాజీ సర్పంచ్‌కు అవమానం జరగడం స్థానికంగా పెద్ద దుమారాన్నే రేపుతోంది. సెప్టెంబర్ 18 శుక్రవారం నాడు అరకు ఎంపీ గుమ్మా తనూజారాణి, ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు తదితర ప్రముఖుల చేతుల మీదుగా ప్రారంభమైన ఈ భవన శిలాఫలకంపై ఇంజినీరింగ్ అధికారుల పనితీరు నవ్వులపాలవుతోంది. ప్రధాన భవన ప్రారంభోత్సవ శిలాఫలకంపై "కన్స్ట్రక్షన్ ఆఫ్ కమ్యూనిటీ హాల్" అని స్పష్టంగా రాయాల్సి ఉండగా, అత్యంత నిర్లక్ష్యంగా ఏకంగా "కన్నక్షన్" అని అర్థరహితంగా ముద్రించారు. అలాగే పక్కనే ఏర్పాటు చేసిన టైల్స్, సీసీ రోడ్డు పనుల శిలాఫలకంపై కూడా అదే తీరులో తప్పుగా "కన్నక్షన్" అని రాసి అధికారులు తమ 'అపార' పరిజ్ఞానాన్ని ప్రదర్శించారు. పోనీ నాయకుల పేర్లయినా సరిగ్గా రాశారా అంటే అదీ లేదు. జడ్పీటీసీ సభ్యుడి పేరు పోతురాజు బాలయ్య కాగా.. ఫలకంపై మాత్రం " పోతురాజు బుల్లయ్య పడాల్" అని అచ్చుతప్పులతో లిఖించారు. ఉన్నత చదువులు చదివిన ఇంజినీరింగ్ అధికారులకు ఈ కనీస అక్షర దోషాలు కనిపించకపోవడం శోచనీయమని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. భవన మంజూరుకు రేయింబవళ్లు శ్రమించిన చింతపల్లి మేజర్ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ దురియ పుష్పలత పేరును శిలాఫలకంపై ఎక్కడా ప్రస్తావించకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ఇటీవల సర్పంచుల పదవీకాలం ముగిసిన మాట వాస్తవమే అయినా, పంచాయతీ ప్రథమ పౌరురాలుగా ఆమె హయాంలోనే ఈ కమ్యూనిటీ భవనం మంజూరైంది. కనీసం మాజీ సర్పంచ్‌గా అయినా ఆమె పేరును చేర్చకపోవడం అధికారుల




కుట్రపూరిత చర్యేనని ఆమె అనుచరులు, అభిమానులు మండిపడుతున్నారు. దీనికి తోడు అధికారులకు కనీస ప్రొటోకాల్ స్పృహ కూడా కరువైందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. విశిష్ట అతిథుల జాబితాలో స్థానిక ఏఎంసీ చైర్మన్ కిల్లో ఊర్మిళ పేరును ప్రొటోకాల్‌ను విస్మరించి అందరికంటే అట్టడుగున చేర్చడం కూటమి నేతలకు ఆగ్రహం తెప్పించింది. ఏ హోదాలో ఉన్నవారి పేరు ఎక్కడ రాయాలో కూడా ఇంజినీరింగ్ అధికారులకు తెలియకపోవడంపై నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. లక్షల రూపాయల ప్రజాధనంతో చేపట్టిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం వేళ, ఇలాంటి తప్పిదాలు దొర్లడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బాధ్యులైన అధికారుల తీరుపై ఉన్నతాధికారులు దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# పలకజీడి ఆశ్రమ బాలికల పాఠశాలలో వైద్య శిబిరం.

వైద్యాధికారి హేమంత్ విద్యార్థులకు పరీక్షలు.

**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 18:** మండలంలోని మారుమూల నున్న పలకాజీడి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ బాలికల పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు.ఈ మేరకు యూ, చిడిపాలెం పి హెచ్ సి వైద్యాధికారి హేమంత్ కుమార్ విద్యార్థులందరిని పరీక్షించి వ్యాధులు ఉన్న వారికి వైద్య సేవలు అందించారు. పలువురు విద్యార్థులకు రక్త పరీక్షలు జరిపి జ్వరాలు ఉన్న వారికి వైద్యం అందించారు. వాతావరణంలో మార్పులు,సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి విద్యార్థినీ విధిగా కాచిన నీళ్ల ను త్రాగటం, వేడి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. సాధారణంగా సోకే దగ్గు, జలుబు వంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని ముందస్తు జాగ్రత్తలు



పాటించాలని వైద్యాధికారి హేమంత్ కుమార్ విద్యార్థులందరిని తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో స్థానిక ఏ ఎన్ ఎం, ఇతర సిబ్బంది, హెచ్ ఎం, వార్డెన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జీకేవీధి పాత్రికేయుల ఐక్య స్వరం

సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా ముందుకు



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 18**: పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలు, వృత్తిపరమైన సవాళ్లను ఐక్యంగా ఎదుర్కొనేందుకు అందరూ కలిసి ముందుకు సాగాలని గూడెంకొత్తవీధి మండల పాత్రికేయుల సంఘం అధ్యక్షుడు సాయం రమణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం మండల పాత్రికేయుల బృందం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.సాయం రమణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పాత్రికేయుల సంక్షేమం, స్థానిక సమస్యలపై వార్తా సేకరణలో ఎదురవుతున్న సవాళ్లు, క్షేత్రస్థాయిలో ప్రజల గొంతుకగా నిలవాల్సిన బాధ్యత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రస్తుతం పాత్రికేయులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని, కొన్ని సందర్భాల్లో దాడులు, ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పాత్రికేయులంతా ఐక్యంగా ఉండి, సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించుకునేందుకు కృషి చేయాలని సూచించారు.వృత్తిపరమైన విలువలను కాపాడుకుంటూ, వాస్తవాలను ప్రజలకు చేరవేయడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, సమాజ శ్రేయస్సుకు పాత్రికేయులు తమ వంతు కృషి చేయాలని సీనియర్ జర్నలిస్టులు పిలుపునిచ్చారు. పాత్రికేయుల మధ్య పరస్పర సహకారం, ఐకమత్యం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ ఆత్మీయ సమావేశంలో మండల పరిధిలోని వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ఛానళ్లకు చెందిన దాదాపు 20 మంది పాత్రికేయులు పాల్గొన్నారు.

## రాజ్మా సాగులో జాగ్రత్తలు పాటించాలి

రైతులకు సూచించిన మండల వ్యవసాయ అధికారి సురేష్



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 18**:రాజ్మా సాగులో రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి సురేష్ సూచించారు. గూడెంకొత్తవీధి పంచాయతీ పరిధిలోని దేరాల గ్రామంలో రైతులకు రాజ్మా సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్మా సాగుకు ఎంపిక చేసిన పొలాన్ని బాగా దున్ని, ఎకరాకు 4 టన్నుల పశువుల ఎరువు లేదా 2.5 టన్నుల కంపోస్ట్ లేదా 200 కిలోల ఘనజీవామృతాన్ని వేసి నేలలో బాగా కలిసేలా దున్నుకోవాలని సూచించారు.రాజ్మా విత్తనాలను పొలంలో విత్తే ముందు బీజామృతంతో విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు. అనంతరం కిలో విత్తనానికి 8 గ్రాముల చొప్పున ట్రైకోడెర్మా విరిడీ శిలీంధ్ర బూజుతో విత్తన శుద్ధి చేయడం ద్వారా ఆకుమచ్చ, వేరుకుళు ,, కాండం కుళ్లు వంటి తెగుళ్లను నివారించేందుకు తోడ్పడుతుందని వివరించారు. అలాగే రాజ్మా విత్తనాలను రైజోబియం బ్యాక్టీరియాతో శుద్ధి చేసి విత్తడం వల్ల వాతావరణంలోని నత్రజని మొక్కలకు అందుబాటులోకి రావడానికి సహాయపడుతుందని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో వీఏహెచ్ఏ కృష్ణ, పీసా సభ్యులు లకే రామచంద్రరావు, పలాస బలరాం, మాజీ సర్పంచ్ కంకిపాటి నారాయణమ్మతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## 20న వైసీపీ విస్తృత స్థాయి సమావేశం

- రానున్న స్థానిక ఎన్నికల శంఖారావం.
- గ్రామ కమిటీ సభ్యులకు ఐడీ కార్డుల పంపిణీ.
- వైసీపీ మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 18.**రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే దిశగా ముంచంగిపుట్టు మండలంలో వైసీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 20న ఉదయం 10 గంటలకు ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ఈ సమావేశం నిర్వహిస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీ చైర్ పర్సన్, అరకు నియోజకవర్గ అబ్జర్వర్ పాల్గొంటారని ఆయన వెల్లడించారు. మండలంలోని వివిధ గ్రామ కమిటీల సభ్యులకు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండలంలోని వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పద్మారావు పిలుపునిచ్చారు.

# దారకొండ దారాలమ్మను దర్శించుకున్న అటవీశాఖ శిక్షణ బృందం

సప్పర్ల రెయిన్‌గేజ్ అడవుల పరిశీలన..



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 18**:రాజమండ్రి అటవీశాఖ పరిధిలో నూతనంగా విధుల్లోకి వచ్చిన ఫారెస్ట్ బీట్ అధికారుల 15వ బ్యాచ్ శిక్షణలో భాగంగా శుక్రవారం ఆర్.వి.నగర్ అటవీశాఖ రేంజ్ పరిధిలో పర్యటించింది. ఈ సందర్భంగా శిక్షణ బృందం తొలుత దారకొండలోని దారాలమ్మ అమ్మవారిని దర్శించుకుంది.అనంతరం సప్పర్ల రెయిన్‌గేజ్ ప్రాంతాన్ని, అక్కడి అటవీ ప్రాంతాలను శిక్షణ బృందం పరిశీలించింది. సప్పర్ల రెయిన్‌గేజ్ ప్రాధాన్యత, అటవీ వృక్ష సంపద, వివిధ వృక్షజాతుల గుర్తింపు, వన్యప్రాణుల నిర్వహణ, పోడు సాగు వల్ల అడవులపై పడుతున్న ప్రభావాలపై శిక్షణ బీట్ అధికారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆర్.వి.నగర్ రేంజ్ అధికారి మణికృష్ణ అటవీ సంరక్షణ, వన్యప్రాణుల పరిరక్షణ, క్షేత్రస్థాయిలో విధుల నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై బీట్ అధికారులకు సూచనలు చేశారు. అటవీ వృక్షజాతులను గుర్తించడం, స్థానిక అటవీ పరిస్థితులను అర్థం చేసుకోవడం వంటి అంశాల్లో క్షేత్రస్థాయి పరిశీలన ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు.ఈ కార్యక్రమంలో డీసీఎఫ్‌లు హరిబాబు, శాంతిస్వరూప్‌తో పాటు ఆర్.వి.నగర్ ఎఫ్ఆర్ఓ మణికృష్ణ, సప్పర్ల డీఆర్ఓ కృష్ణారావు, సప్పర్ల ఎఫ్‌బీఓ నవీన్, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి పర్యటన ద్వారా బీట్ అధికారులకు అటవీ నిర్వహణపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు.


# 65 వ వార్డ్ లో పట్టాల పండుగ సందడి



**గాజువాక:పెన్ పవర్,సెప్టెంబర్18**
ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా శనివారం ఆంధ్ర యూనివర్సిటీ మైదానంలో జరిగే పట్టాల పంపిణీ కార్యక్రమంలో 65 వ వార్డుకి చెందిన లబ్ధిదారులు పట్టాలు అందుకోనున్నారు.ఈ నేపథ్యంలో వార్డులోని ఆయా ప్రాంతాల్లో ఎంపికైన లబ్ధిదారుల ఇళ్లకు వార్డు మాజీ కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు వెళ్లి వారికి ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి పట్టాల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల కల నేటికి సాకారం అయిందని అన్నారు.ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ పట్టాలను పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తీసుకున్న చొరవ వల్ల అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు అందుతున్నాయని ఇది గొప్ప శుభ పరిణామం అని పేర్కొన్నారు.సీఎం సభ వేదిక వద్దకు లబ్ధిదారులను బస్సుల్లో తరలిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వార్డులోని అశోక్ నగర్ సామాజిక భవనం వద్ద కోలాహలం నెలకొంది.కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రట్టి వాసు,కూటమి నేతలు,సచివాలయాల సిబ్బంది, ఆర్పీలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# దామనాపల్లి సచివాలయంలో 154 పింఛన్ దరఖాస్తులు ఆన్‌లైన్

- సిబ్బంది చొరవను అభినందించిన కూటమి నాయకులు



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 18**:గూడెంకొత్తవీధి మండలంలోని దామనాపల్లి స్వర్ణ గ్రామ సచివాలయం పరిధిలో నూతన ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు సంబంధించి 154 దరఖాస్తులను ఆన్‌లైన్ చేసినట్లు వెల్ఫేర్ అసిస్టెంట్ కళ్యాణి తెలిపారు. పింఛన్ల దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయడంలో సచివాలయ సిబ్బంది ప్రత్యేక చొరవ చూపినట్లు తెలిపారు.డిజిటల్ అసిస్టెంట్ సింహాచలం, వెల్ఫేర్ అసిస్టెంట్ కళ్యాణి పింఛన్ల దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియలో ఎంతో చొరవ తీసుకుని దరఖాస్తుదారులకు సహకరించారని కూటమి నాయకులు పేర్కొన్నారు. పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి తరఫున సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సిబ్బందిని కూటమి నాయకులు అభినందించారు. కార్యక్రమంలో ఎం. సతీష్, ఎస్. రమణమూర్తి, పల్లం నాయుడు, వంతల సింగరాజు, బి. నాగరాజు, కే. మహేష్, కాశీరాజు తదితరులు పాల్గొన్నారు.

# డౌనూరు పి హెచ్ సి లో ఘనంగా సేవా సంకల్ప అభియాన్.

- డౌనూరు పి హెచ్ సి లో ఘనంగా సేవా సంకల్ప అభియాన్.
- ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు.

**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 18:** దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని కొయ్యూరు మండలంలోని డౌనూరు పి హెచ్ సి వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు ఇక్కడ పి హెచ్ సి ఆవరణలో నరేంద్ర మోదీ పుట్టిన రోజు సందర్భంగా తలపెట్టిన నెల రోజుల పాటు జరిపే సేవా సంకల్ప అభియాన్ ప్రోగ్రామ్ ను కూటమి నాయకులు టీడీపీ మండల మహిళా అధ్యక్షురాలు స్థానిక క్లస్టర్ ఇంచార్జి బోనంగి సత్యవతి ఆధ్వర్యంలో నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోకాల దేవి,శ్రీరాములు తో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానికి శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు తెలియజేశారు.అనంతరం ఇక్కడ పి హెచ్ సి లో వైద్యాధికారి పలువురుకి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో చిట్టింపాడు మాజీ సర్పంచ్ దొరబాబు,శ్రీరాములు,జగన్ మహిళలు కూటమి నాయకులు, ఎంపీ పి హెచ్ ఎస్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ట్రక్ డ్రైవర్ల ఆరోగ్యంపై కోరమాండల్ ప్రత్యేక శ్రద్ధ





## 75 మందికి కంటి అద్దాలు పంపిణీ
## నలుగురికి కంటి ఆపరేషన్లు

**ములగాడ, పెన్ పవర్ సెప్టెంబర్ 18 :** ట్రక్ డ్రైవర్ల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా కోర మాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఆధ్వర్యంలో విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని జీవీఎంసీ ప్రాంతంలో ప్రత్యేక ఉచిత వైద్య శిబి రాన్ని నిర్వహించారు. కోరమాండల్ కంపెనీకి వచ్చే ట్రక్ డ్రైవర్ల కోసం నిర్వహించిన ఈ శిబిరం లో గుండె సంబంధిత పరీక్షలతో పాటు కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్య పరీక్షల్లో గుర్తించిన సమస్యలకు అనుగుణంగా 75 మంది డ్రైవర్లకు కంటి అద్దాలను అందజే శారు. అలాగే నలుగురు డ్రైవర్లకు కంటి ఆపరే షన్లు చేయించారు. డ్రైవర్ల ఆరోగ్యం పట్ల అవ గాహన కల్పించడంతో పాటు, అవసరమైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.కంపెనీ సామాజిక బాధ్యత కార్యక్ర మాల్లో భాగంగా నిర్వహించిన ఈ వైద్య శిబిరం లో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సీని యర్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్--హెడ్ ఆఫ్ మాన్యుఫ్యాక్చరింగ్ ఆర్. షణ్ముగం, అసోసియే ట్ వైస్ ప్రెసిడెంట్--హెచ్.ఆర్. కే.వి. వి. వై.ఎస్ . నారాయణ, కమర్షియల్ డిపార్ట్‌మెంట్ హెడ్ కె. లక్ష్మీనారాయణ, కంపెనీ వైద్యులు, సి.ఎస్.ఆర్ మేనేజర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నా రు.ట్రక్ డ్రైవర్లు నిరంతరం ప్రయాణాలు చేస్తూ విధులు నిర్వహిస్తున్న నేపథ్యంలో వారి ఆరో గ్యాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించడం అవ సరమని, అందులో భాగంగానే ఇటువంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు.

# ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ చేయాలి




సీపీఎం పాదయాత్రలో ప్రభుత్వానికి డిమాండ్

**ములగాడ, పెన్ పవర్, సెప్టెంబర్ 18 :**జీవీఎంసీ పరిధిలోని 59వ, 58వ, 63వ వార్డు ల్లో ఇంటి పట్టాలు ఉన్న వారికి వెంటనే రిజిస్ట్రే షన్ చేయాలని, ఇళ్లు లేని అర్హులైన పేదలందరి కీ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీ ఎం ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు.నెహ్రూనగర్, వాయుపుత్ర కాలనీ, ములగాడ హౌసింగ్ కాలనీ, ఎక్స్మెన్ సర్వీస్ కాలనీ, కాక రలోవ, చింతలలోవ తదితర ప్రాంతాల్లో నిర్వ హించిన పాదయాత్రలో సీపీఎం జోన్ నాయకు లు ఆర్. లక్ష్మణమూర్తి, కె. పెంటారావు, జోన్ కార్యదర్శి పి. పైడిరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాకరలోవ, చింతలలోవ ప్రాంతాల్లో గత ప్రభు త్వాలు అర్హులను గుర్తించి జీఓ నెం. 296, 38 ప్రకారం ఇళ్ల పట్టాలు మంజూరు చేసినప్పటికీ, ప్రస్తుతం పట్టాలు ఉన్న వారిని రిజిస్ట్రేషన్‌కు అనర్హులుగా గుర్తించి రిజిస్ట్రేషన్లు చేయకపోవ డం అన్యాయమన్నారు. పట్టాలు ఉన్న ప్రతి ఒక్కరికీ రిజిస్ట్రేషన్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.

59వ వార్డులో పట్టాలు ఉన్నప్పటికీ అర్హులైన వారికి రిజిస్ట్రేషన్ చేయకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికీ పట్టాల రిజిస్ట్రే షన్ చేయాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే బాధితులతో కలిసి పెద్ద ఎ త్తున ఆందోళనలు, ప్రజా ఉద్యమాలు చేపడతా మని హెచ్చరించారు.58వ వార్డులోని గుల్లలపాలెం, కుంచమ్మ కాల నీల్లో గతంలో పట్టాలు మంజూరు చేసినప్పటికీ, ప్రస్తుతం గ్రామకంఠం పేరుతో రిజిస్ట్రేషన్లు నిలిపి వేయడం సరికాదన్నారు. కొంతమంది పేరుపై ఇల్లు లేదనే కారణాలతోనూ, ఇతర సాంకేతిక కారణాలు చూపుతూ ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ చేయడం లేదని తెలిపారు.జీఓ నెం. 30 ప్రకారం అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు ఇవ్వవచ్చని ప్రభు త్వం చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పట్టాల రిజిస్ట్రేషన్లు జరగడం లేదని విమర్శించారు. పట్టాలు లేకపోవడంతో విద్యుత్ మీటర్లు, సంక్షే మ పథకాలు తదితర ప్రభుత్వ ప్రయోజనాలు పొందలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. అర్హులైన ఇళ్లు లేని పేదలందరికీ, అలాగే అచ్చం నాయుడులో డబ్బులు చెల్లించిన లబ్ధిదారుల కు టిడ్కో ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశా రు. ఏడు వార్డుల ప్రజలకు ఇళ్లను కేటాయించి అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ పాదయాత్రలో సీపీఎం మల్కాపురం జోన్ నాయకులు కె. రమణ, బి. శ్రీను, కార్యకర్తలు ఆర్. నాగేశ్వరరావు, దుర్గాప్రసాద్, ఎం. ఆదినా రాయణ, జి. నరేష్, సత్యనారాయణ, జి. రామ కృష్ణ, సురేష్, శ్రీను, దుర్గారావు, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుకు అడ్డుగా ఉన్న తుప్పల తొలగింపు

- వాహనదారులకు ఎస్సై సురేష్ అవగాహన



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 18**:గూడెంకొత్తవీధి ఎస్సై సురేష్ రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. మండలంలోని ఎబులం గ్రామ సమీపంలోని మలుపు వద్ద రోడ్డుకు అడ్డంగా పెరిగిన తుప్పలను దగ్గరుండి తొలగించారు. రహదారికి ఇరువైపులా పెరిగిన తుప్పలు వాహనదారులకు ఇబ్బందికరంగా మారి, రాకపోకలకు అంతరాయం కలిగించే అవకాశం ఉందని ఆయన తెలిపారు.అనంతరం ఆ మార్గంలో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులకు ఎస్సై సురేష్ కౌన్సెలింగ్ ఇచ్చారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు. వాహనదారులు తమ వెంట వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను కలిగి ఉండాలని తెలిపారు.రహదారి భద్రతా నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, ప్రమాదాల నివారణకు వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్సై సురేష్ సూచించారు.

# లంబసింగి ఓటర్ల జాబితాలో తీవ్ర గందరగోళం.

వార్డుల విభజన అస్తవ్యస్తం.. ఎంపీడీవోకు అఖిలపక్ష నాయకుల ఫిర్యాదు.



**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 18.**చింతపల్లి మండలంలోని లంబసింగి గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా తప్పుల తడకగా మారింది. వార్డుల విభజన, ఓటర్ల నమోదు ప్రక్రియలో అధికారులు అశాస్త్రీయంగా వ్యవహరించడంతో స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు, అఖిలపక్ష నాయకులు, గ్రామ పెద్దలు స్థానిక ఎంపీడీవో లాలం సీతయ్యకు మూకుమ్మడిగా వినతిపత్రం అందజేశారు. లంబసింగి పంచాయతీ పరిధిలో మొత్తం 25 గ్రామాలు ఉండగా, వాటిని 12 వార్డులుగా విభజించారు. ఈ పంచాయతీలో మొత్తం 3,096 మంది ఓటర్లు ఉన్నట్లు జాబితాలో పేర్కొన్నారు. అయితే, ఇటీవల రూపొందించిన ఈ జాబితాను పరిశీలించిన గ్రామస్థులు ఒక్కసారిగా విస్తుపోయారు. ఏ ఒక్క వార్డులోనూ ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు కాలేదని గుర్తించారు. ఎక్కడో ఉండాల్సిన ఓటర్లను మరెక్కడో నమోదు చేయడం, ఒక వీధి వారిని వేరొక వార్డులో కలపడంతో ఆయా 12 వార్డుల్లోని ఓటర్లంతా తీవ్ర గందరగోళానికి గురవుతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని, గ్రామాలు, వీధుల వారీగా వాస్తవంగా నివాసం ఉంటున్న వారి ఆధారంగానే ఓటర్ల జాబితాను పారదర్శకంగా సవరించాలని వారు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. తప్పులన్నీ పూర్తిస్థాయిలో సరిదిద్దిన తర్వాతే, సవరించిన తుది జాబితాను గ్రామ సచివాలయంలో ప్రచురించాలని ఎంపీడీవోను కోరారు. ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన వారిలో లంబసింగి అఖిలపక్ష నాయకులు ఎస్.వి.నాగరాజు, వి.వినయ్, వి.మహేంద్ర, ఎల్.వరప్రసాద్, జి.శ్రీనివాసరావు, సిహెచ్.తిరుపతి తదితరులు ఉన్నారు.

# రాములు రోడ్డు నిర్మాణానికి కలెక్టర్ ఆదేశాలు

- రోడ్డు నిర్మాణానికి కాంట్రాక్టర్, సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారి.
- వర్షం కురిస్తే ఇందిరా కోలని వయా రాములు రోడ్డు చిత్తడి చిత్తడిగా మారుతున్న రోడ్డు.
- ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎంఎం శ్రీను, పేసా కమిటీ సభ్యుడు నారాయణ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 18.** అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలంలోని కించాయిపుట్టు పంచాయతీ పరిధిలో ఇందిరకోలని నుండి రాములు రోడ్డు వరకు వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ టీ నిశాంతికు వినతి పత్రం సమర్పించమని, దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ రాములు రోడ్డు నిర్మాణానికి కాంట్రాక్టర్ కు, సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎంఎం శ్రీను, పెసా కమిటీ సభ్యుడు నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ.. కించాయిపుట్టు పంచాయతీ జోలపుట్టు ఆర్ అండ్ బి రోడ్డు ఆనుకొని ఉన్న ఇందిరకోలనీ నుండి దారపల్లి మీదుగా రాములు వరకు రెండున్నర కిలోమీటర్లు రోడ్డు నిర్మాణం కోసం టెండర్లు పూర్తి అయిన నేటికీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టక పోవడానికి గల కారణం ఏమిటనీ జిల్లా కలెక్టర్, ఆర్డీఓ లోకేశ్వరరావుకు లిఖిత పూర్వకంగా వినతి పత్రం సమర్పించమన్నారు. ఎన్నో ఏళ్లుగా ఇందిరాకోలని, రాములు, గడ్డిబంద, దారపల్లి, కుమ్మిడిపుట్టు రోడ్డు శిథిలావస్థలో చేరటంతో ఆయా గ్రామస్తులు రోడ్డు నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నారని, గుత్తేదారుడు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల రోడ్డు పనులు ప్రారంభానికి నోచుకోలేదని వారు అవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తక్షణమే స్పందించి రోడ్డు పనులు నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ సంబంధించిన అధికారులకు ఆదేశించినట్లు శ్రీను తెలిపారు. కాగా సదరు కాంట్రాక్టర్ స్పందిస్తూ రెండు మూడు వారలోపు పనులు ప్రారంభం చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మఠం నర్సింగరావు పడాల్, బుద్ధ, నారాయణ, చైతోన్, ధనుర్జాయ్ పాల్గొన్నారు.

## పెన్షన్ ప్రక్రియ నిరంతరం కొనసాగించాలి

ప్రభుత్వానికి మండల కార్యదర్శి బుజ్జిబాబు విజ్ఞప్తి



**గూడెంకొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 18:** పెన్షన్ దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను కటాఫ్ తేదీలకు పరిమితం చేయకుండా నిరంతరం కొనసాగించాలని మండల కార్యదర్శి అంపురంగి బుజ్జిబాబు ప్రభుత్వాన్ని కోరారు. కటాఫ్ తేదీ కారణంగా 50 సంవత్సరాలు నిండిన అర్హులైన లబ్ధిదారులు సకాలంలో అవసరమైన ధ్రువపత్రాలు సమకూర్చుకోలేక దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని తెలిపారు. 50 సంవత్సరాలు నిండేందుకు కొన్ని రోజులు లేదా నెలలు తక్కువగా ఉన్న వారికి కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనం కలిగేలా పెన్షన్ దరఖాస్తుల ప్రక్రియను నిరంతరంగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## గిరి రైతులకు జాఫ్రా, కొబ్బరి, మామిడి మొక్కల పంపిణీ...!

విబిజి రాంజీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ "రాజు"



**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 18 :** గిరిజన ప్రాంత రైతాంగం ఆర్థికంగా ఎదిగేందుకే వివిధ రకాల జాతులకు చెందినమొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని బిబిజి రామ్ జి పథకం టెక్నికల్ అసిస్టెంట్ రాజు అన్నారు. శుక్రవారం మండలంలో నడింపాలెం గ్రామంలో గిరిజన రైతాంగానికి జాఫ్రా , కొబ్బరి, మామిడి వంటి జాతులు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ రాజు మాట్లాడుతూ... మండల వ్యాప్తంగా పై మొక్కలను రైతులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. వీటిని రైతులు సక్రమంగా వినియోగించుకుంటే ఆర్థికంగా ఎదిగేందుకు ఎంతో దోహద పడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులు తో పాటు వీఆర్పీలు నూక రత్నం ధార పాల్గొన్నారు


## డీజేలు, సౌండ్ సిస్టమ్స్‌కు అనుమతి: మంత్రి నారా లోకేశ్‌కు చింతపల్లి వ్యాపారుల ధన్యవాదాలు.



**చింతపల్లి పెన్ పవర్ సెప్టెంబర్ 18.** వినాయక చవితి పర్వదినం సందర్భంగా డీజేలు, సౌండ్, లైటింగ్ ఏర్పాట్లకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయడంపై చింతపల్లి ప్రాంతానికి చెందిన వ్యాపారులు, కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. వేలాది మంది కార్మికుల ఉపాధిని దృష్టిలో ఉంచుకుని సానుకూల నిర్ణయం తీసుకున్న మంత్రి నారా లోకేశ్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు గురువారం వారు స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో పండుగల సమయంలో డీజేలపై ఆంక్షలు విధించడంతో ఈ రంగంపై ఆధారపడిన నిర్వాహకులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు అప్పులు చేసి డీజే, లైటింగ్, టెంట్ సామగ్రి కొనుగోలు చేసినప్పటికీ వ్యాపారం లేక నష్టాలు మూటగట్టుకోవాల్సి వచ్చిందన్నారు. తాజాగా వినాయక చవితికి డీజేలకు అనుమతి ఇవ్వడంతో తమ వ్యాపారాలకు మళ్లీ ప్రాణం పోసినట్లయిందని సంతోషం వ్యక్తం చేశారు. తాజా నిర్ణయంతో లైటింగ్, టెంట్‌హౌస్ కార్మికులు, ఇతర అనుబంధ రంగాల కార్మికుల కుటుంబాలకు ఈ పండుగ సీజన్‌లో చేతినిండా పని దొరుకుతుందన్నారు. ప్రభుత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వేడుకలు నిర్వహిస్తామని వ్యాపారులు స్పష్టం చేశారు. పోలీసు, స్థానిక అధికారుల సూచనల మేరకు శబ్ద నియంత్రణ నిబంధనలు (సౌండ్ లిమిట్స్), నిర్ణీత సమయపాలన విధిగా పాటిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు, ఆనందరావు, చిన్నా, ఆర్ఎంఎస్ సౌండ్స్ రమేష్, టెంట్ హౌస్ నిర్వాహకులు కృష్ణ, సాయి, ఎస్ఎంబీ టెంట్ హౌస్ ప్రతినిధులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ

- స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి: ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు, పెన్ పవర్, సెప్టెంబర్ 18:** పాడేరు మండలంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మండలస్థాయి ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పాడేరు ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మత్స్యరాస విశ్వేశ్వర రాజు పాల్గొని నాయకులు, కార్యకర్తలకు ఐడీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు గుర్తింపు కల్పించే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమన్వయంతో సిద్ధం కావాలని సూచించారు. పార్టీ తరఫున నిర్ణయించిన అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీ కమిటీలను బలోపేతం చేస్తూ ప్రజల సమస్యలను తెలుసుకుని వారి తరఫున పనిచేయాలని సూచించారు. పార్టీ శ్రేణులు ఐక్యతతో ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కురూస పార్వతమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు సీధరి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్న దొర, వైస్ ఎంపీపీ కుంతురు కనకలమ్మ, పార్టీ సీనియర్ నాయకుడు గబ్బడ చిట్టిబాబు, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, గ్రామ పంచాయతీ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.?

## విశాఖ రోడ్లపై గ్రీన్ మెట్రో ఏసీ బస్సులు

- సెప్టెంబర్ నెలాఖరులోవిశాఖకు గ్రీన్ మెట్రో ఏసీ బస్సులు




**ములగాడ, పెన్ పవర్, సెప్టెంబర్ 18. :** విశాఖ జిల్లా ప్రజా రవాణా వ్యవస్థను ఆధునికీక రించే చర్యల్లో భాగంగా ఏపీఎస్ఆర్టీసీ గ్రీన్ మె ట్రో ఏసీ బస్సులను అందుబాటులోకి తీసుకురా నుంది. రాష్ట్రంలో తొలిసారిగా ఈ బస్సులు వి శాఖ జిల్లాకు చేరుకుంటున్నాయి. ఇందులో భా గంగా గాజువాక డిపోకు చేరుకున్న గ్రీన్ మెట్రో ఏసీ బస్సును ఏపీఎస్ఆర్టీసీ విశాఖపట్నం రీజ నల్ మేనేజర్ బి. అప్పలనాయుడు పరిశీలిం చారు. బస్సులోని ప్రయాణికుల సౌకర్యాలు, సాంకేతిక అంశాలను తనిఖీ చేశారు. శ్రీశ్రీఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ ఈ నెలాఖ రులోగా గాజువాక డిపోకు మొత్తం 30 గ్రీన్ మెట్రో ఏసీ బస్సులు చేరుకోనున్నాయని తెలిపారు. మరో 50 వరకు ఏసీ బస్సులు అక్టోబర్ నెలాఖరులోగా సింహపురి డిపోకు చేరుకునే అవకాశం ఉందన్నారు. రిజిస్ట్రేషన్, ఇతర అనుమతుల ప్రక్రియ పూర్తయిన తర్వాత వీటిని వివిధ రూట్లలో ప్రయాణికులకు అందు బాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు.

గ్రీన్ మెట్రో ఏసీ బస్సులో 35 సీట్ల సీటింగ్ సామ ర్థ్యం ఉంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా స్టాండింగ్ ప్రయాణికులకు కూడా అవకాశం కల్పించనున్నారు. నాలుగు సీసీ కెమెరాలు, ఆటోమేటిక్ డోర్లు, ఎయిర్ సస్పెన్షన్ వంటి ఆధునిక సౌకర్యాలు బస్సులో ఉన్నాయి. ఎయి ర్ సస్పెన్షన్ వల్ల ప్రయాణికులకు సౌకర్యవంత మైన ప్రయాణ అనుభూతి కలుగుతుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

ఈ పరిశీలన కార్యక్రమంలో గాజువాక డిపో మేనేజర్ పి. మల్లేశ్వరరావు, అసిస్టెంట్ ఇంజనీర్ నాగభూషణ్, పినాకిల్ కంపెనీ ఇంజనీర్ త్రినాథ్, గ్రీన్ సెల్ ఇంజనీర్ హరిబాబు, టెక్నికల్ ఇంజనీ ర్లు, మెకానిక్స్, సూపర్వైజర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.గా గాజువాక డిపోకు 30 బస్సులు

# యువతకు ఉపాధి అవకాశాలే లక్ష్యం



ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 19 :** యువ పారిశ్రామికవేత్తలను ప్రభుత్వం అన్ని విధాలా ప్రోత్సహిస్తోందని జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షుడు, దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. పరిశ్రమలకు రాయితీలు కల్పించడంతో పాటు సింగిల్ విండో విధానంలో అనుమతులు మంజూరు చేస్తూ పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని ప్రభు త్వం కల్పిస్తోందని పేర్కొన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి రావడంతో ఉత్తరాంధ్రలో పెట్టుబడులు, పరిశ్రమలు, పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. తద్వారా యువ తకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయ ని చెప్పారు. విశాఖపట్నంలో పర్యాటక, ఆతిథ్య రంగాల్లోనూ పెట్టుబడులకు విస్తృత అవకాశా లు ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విశాలా క్షినగర్‌లో సీఎన్ఆర్ వెంచర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎన్ఆర్ వెంచర్స్ అధినేతలు చెల్లుబోయిన రాము, చెల్లుబోయిన నర్సింగరా వు చంటి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌తో పాటు ప్రముఖ బుల్లితెర నటుడు బాలును ఘనంగా సత్కరించారు.

అభిమానుల ఆదరణే నా బలం: నటుడు బాలు

తెలుగు ప్రజల అభిమానంతోనే సీరియల్స్‌లో మంచి గుర్తింపు పొందానని ప్రముఖ బుల్లితెర నటుడు బాలు తెలిపారు. భవిష్యత్తులో సిని మాల్లోనూ నటించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఈ సందర్భంగా సీఎన్ఆర్ వెంచర్స్ ప్రతినిధులు మాట్లాడుతూ వ్యాపార కార్యకలాపాలతో పాటు సేవా కార్యక్రమాలకు కూడా మరింత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కోట్ల రఘు, అయ్యప్ప రెడ్డి, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, నటుడు బాలు కలిసి ఫొటోలు దిగేందుకు స్థానిక మహిళా అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# మన తీరం--మన బాధ్యత'



**తీర పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**

**రుషికొండ బీచ్‌లో ప్రత్యేక కార్యక్రమం**

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, సెప్టెంబర్ 18 :** సముద్ర తీర ప్రాంతాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావా లని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ పిలుపుని చ్చారు. అంతర్జాతీయ తీరప్రాంత పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా శనివారం రుషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్‌లో ప్రత్యేక తీర పరిశుభ్రత కార్య క్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 6.30 గంటల నుంచి కార్యక్రమం ప్రారంభం కానుందని కలెక్టర్ వెల్లడించారు. ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతిని ధులు, పర్యాటక రంగానికి చెందినవారు, యువ త పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. పరిశుభ్రమైన తీర ప్రాంతాలు ఆరోగ్యకరమైన సమాజానికి, పర్యా వరణ సమతుల్యతకు ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు సముద్రంలోకి చేరకుండా ప్రతి ఒక్కరూ బాధ్య తగా వ్యవహరించాలని సూచించారు. బీచ్‌లను సందర్శించే సమయంలో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయా లని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని కోరారు. 'మన తీరం--మన బాధ్యత' అనే భావనతో తీర ప్రాంతాల పరిరక్షణకు ప్రజలంతా ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పరిశుభ్రమై న తీరాన్ని భావితరాలకు అందించేందుకు సమష్టి కృషి అవసరమని ఆయన అన్నారు.

## 12 వ వార్డులో లబ్ధిదారులకు ఆహ్వాన పత్రాలు అందజేసిన టిడిపి నాయకులు



**విశాఖ తూర్పు,పెన్ పవర్, సెప్టెంబర్ 18:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శనివారం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరగనున్న 296, 388, 30 జీ.ఓ. రెగ్యులరైజేషన్ పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు. ఆదేశాల మేరకు టిడిపి వార్డు నాయకులు గోపల్లి రామకృష్ణ ఇల్లా లక్ష్మీ ,ఆర్పి దిలేశ్వరి. దుర్గ నగర్ అంబేద్కర్ న్యూ కాలనీ, రాజీవ్ నగర్ పలు ప్రాంతాలలో లబ్ధిదారుల ఇళ్లకు నేరుగా వెళ్లి కార్యక్రమ వివరాలను తెలియజేసి ఆహ్వాన పత్రాలను అందించారు.

# పవన్ కళ్యాణ్ పిఠాపురం పర్యటనకు పటిష్ట బందోబస్తు





**పర్యటనా ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ బిందుమాధవ్**

**కాకినాడ/పిఠాపురం ,పెన్‌పవర్, సెప్టెంబర్ 18:**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ నెల 21, 22 తేదీల్లో పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో కాకినాడ జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపడుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్, శుక్రవారం పర్యటనా ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి, భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులతో సమీక్షించారు.పిఠాపురం ఆర్అండ్‌బీ అతిథి గృహం, రథాలపేట, యు.కొత్తపల్లి మండలం సూరప్ప చెరువు, కొండెవరం, గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామాల్లో ఉప ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను ఎస్పీ పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో భద్రతా పరంగా తీసుకోవాల్సిన చర్యలు, పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు.పర్యటన సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ ఆదేశించారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ముందస్తు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టడంతో పాటు పార్కింగ్, ప్రజల రాకపోకల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పర్యటనలో పాల్గొనే ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఇతర వర్గాల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అన్ని ఏర్పాట్లను సమన్వయంతో పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డా. మహంతి కిషోర్ కుమార్, అడిషనల్ ఎస్పీ (ఏఆర్) ఎస్. శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ కె.వి.వి.సత్యనారాయణ, ఏఆర్ డీఎస్పీ వి.జి. శ్రీహరి రావు, పిఠాపురం సీఐ జి.వి.వి. సత్యనారాయణ, కాకినాడ ట్రాఫిక్-1 ఇన్‌స్పెక్టర్ ఎన్.రమేష్, పిఠాపురం సర్కిల్ ఎస్సైలు,రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కిర్లంపూడిలో ఘనంగా లలితా సప్తమి వేడుకలు.



**కిర్లంపూడి, పెన్ పవర్, సెప్టెంబర్, 18:**లలితా సప్తమి వేడుకలను కిర్లంపూడిలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన కిర్లంపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో మహిళలు సామూహికంగా నక్షత్రమాల శ్రీ లలిత సహస్రనామ పారాయణ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గత కొంతకాలంగా వర్షాలు పడకపోవడంతో రైతులతో పాటు ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్న కారణంగా లోక కళ్యాణార్థం నక్షత్రమాల లలితా సహస్రనామ పారాయణ సంకల్పించినట్లు వాసవి మహిళా సంఘం సభ్యులు తెలిపారు. ఆలయ ప్రధానార్చకులు గోవర్ధనం సత్య నాగ గోపాలచార్యుల ఆధ్వర్యంలో శ్రీ చక్రానికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన జరిపించారు. అనంతరం కిర్లంపూడి, ప్రత్తిపాడు, ఏలేశ్వరం, జగ్గంపేట తదితర మండలాల నుండి భారీ సంఖ్యలో మహిళలు అమ్మవారి ఆలయానికి తరలి వచ్చారు. ఉదయం 6 గంటల నుండి నక్షత్రమాల లలితా సహస్రనామ పారాయణ ప్రారంభించి సాయంత్రం 6 గంటల వరకు నిర్విరామంగా నిర్వహించారు. మహిళలు 27 హారతులు ఆలయంలో అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు పారాయణలో పాల్గొన్న భక్తులతో పాటు అమ్మవారి ఆలయానికి తరలివచ్చిన భక్తులకు అన్నప్రసాదం ఏర్పాటు చేశారు. మహిళలకు పసుపు కుంకుమలు అందజేశారు. కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీతో పాటు మహిళా సంఘ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**యాప్‌ల వలలో పడి ఆన్‌లైన్ రుణాలు తీసుకోవద్దు**

**అత్యవసరమైతేనే రుణాలు తీసుకోండి**

**క్రైమ్ సీఐ అంకబాబు**

**కాకినాడ, పెన్‌పవర్, సెప్టెంబర్ 18:**సైబర్ మోసాల పట్ల యువత, మహిళలు అప్రమత్తంగా ఉండాలని సామర్లకోట క్రైమ్ సీఐ ఆర్. అంకబాబు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే రుణాలు తీసుకోవాలని, సరదా అవసరాల కోసం ఫోన్ యాప్‌ల ద్వారా రుణాలు తీసుకునే అలవాటును మానుకోవాలని సూచించారు.సర్పవరం పరిధిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఎంఫిన్ ఆధ్వర్యంలో ఫ్యూజియన్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థ మైక్రోఫైనాన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ అంకబాబు మాట్లాడుతూ బ్యాంకు ఖాతా వివరాలను ఇతరులకు వెల్లడించరాదన్నారు.బ్యాంకు లేదా ఇతర సంస్థల నుంచి మాట్లాడుతున్నామని చెప్పి ఓటీపీ, ఖాతా వివరాలు అడిగినా ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వవద్దని హెచ్చరించారు.గుర్తింపు లేని మొబైల్ యాప్‌ల ద్వారా రుణాలు తీసుకోవద్దని, వాటి వల్ల అధిక వడ్డీలు,వేధింపులు తదితర సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. వీలైనంత వరకు ఆన్‌లైన్ రుణాలకు దూరంగా ఉండటం మంచిదన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు అధిక వడ్డీలు, బహుమతులు తదితర ఆశలు చూపి మోసాలకు పాల్పడుతున్నారని వివరించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎంఫిన్ ఉపాధ్యక్షుడు పి.కమలేశ్ మాట్లాడుతూ ఆన్‌లైన్ మోసాలు ఇటీవలి కాలంలో పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వివిధ రకాల ఆశలు చూపి ప్రజల నుంచే డబ్బులు దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తున్నారని వివరించారు.

లీడ్ బ్యాంక్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళలు పొదుపును అలవాటుగా చేసుకుని, ఆ మొత్తాన్ని బ్యాంకుల్లో జమ చేసి కుటుంబ ఆర్థికాభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. ఇతరుల కోసం అప్పులు చేసే విధానాన్ని మానుకుని, కుటుంబ ఆర్థిక స్థిరత్వానికి ప్రాధాన్యం ఇవ్వాలని ఫ్యూజియన్ ఫైనాన్స్ రీజినల్ మేనేజర్ బి. కిరణ్‌కుమార్ సూచించారు. రిజర్వ్ బ్యాంక్ గుర్తింపు పొందిన సంస్థల నుంచే రుణాలు తీసుకోవాలని, అలాంటి సంస్థలు నిబంధనల ప్రకారం వినియోగదారులకు సేవలు అందిస్తాయని తెలిపారు.సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతున్నాయో సైబర్ క్రైమ్ విభాగానికి చెందిన దుర్గాప్రసాద్ స్క్రీన్‌పై వివరిస్తూ అవగాహన కల్పించారు.కార్యక్రమంలో గంగిరెడ్డి బలరాం, ఫ్యూజియన్ క్లస్టర్ మేనేజర్ జి.వి.వి. ప్రసాద్, మైక్రోఫైనాన్స్ సంస్థల ప్రతినిధులు ఎం.రాఘవనాయుడు, జి. కృష్ణ, కె. డేవిడ్, ఏ.కొండబాబు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకర్లు, శాఖల సమన్వయం కీలకం





- **అర్హులైన లబ్ధిదారులకు రుణాలు సకాలంలో అందాలి**
- **జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**కాకినాడ, పెన్‌పవర్, సెప్టెంబర్ 18:**బ్యాంకు రుణాలతో ముడిపడి ఉన్న ప్రభుత్వ పథకాల అమలులో బ్యాంకర్లు, ప్రభుత్వ శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని, అర్హులైన లబ్ధిదారులకు రుణాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్పష్టం చేశారు.సమాజ అభివృద్ధిలో బ్యాంకర్లు, ప్రభుత్వ శాఖలు కీలక పాత్ర పోషించాలని సూచించారు.

2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జూన్ 30తో ముగిసిన తొలి త్రైమాసిక పురోగతి, రెండో త్రైమాసిక కార్యాచరణ అమలు తీరుపై శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి సమీక్షా కమిటీ,జిల్లా స్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశాలు కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జి.హెచ్.ఎస్.వి. ప్రసాద్ సమర్పించిన నివేదిక ఆధారంగా జిల్లాలో బ్యాంకర్ల పనితీరు, వివిధ ప్రభుత్వ పథకాలకు రుణాల కల్పన, కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు, ఆర్థిక సమ్మిళిత కార్యక్రమాల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు.ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన,ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం,పీఎం విశ్వకర్మ, పీఎం సూర్యఘర్,జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్ అమలు, త్రైమాసిక లక్ష్యాల సాధనపై బ్యాంకు శాఖల వారీగా పురోగతిని పరిశీలించారు. గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలపై చేపట్టిన చర్యలను ఎల్‌డీఎం వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం,పారిశ్రామిక అభివృద్ధి, ఎంఎస్‌ఎంఈ,ఇతర ఉత్పాదక రంగాలకు బ్యాంకు రుణాల అనుసంధానాన్ని మరింత పెంచాలని సూచించారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించిన అర్హత కలిగిన దరఖాస్తులను బ్యాంకులు త్వరితగతిన పరిశీలించి, మంజూరైన రుణాలను సకాలంలో లబ్ధిదారులకు అందించాలని ఆదేశించారు.ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా బ్యాంకులు,సంబంధిత ప్రభుత్వ శాఖలు నిరంతర సమన్వయంతో పనిచేయాలని అన్నారు.వ్యవసాయ పంట రుణాలతో పాటు పాడి,పశుసంవర్ధక, మత్స్య, ఉద్యాన రంగాలు,రైతు ఉత్పత్తిదారుల సంఘాలు,వ్యవసాయ మౌలిక వసతులకు రుణ సదుపాయాలు కల్పించడంపై సమావేశంలో చర్చించారు.కౌలు రైతు భరోసా కార్డుల ఆధారంగా రైతులకు పంట రుణాలు మంజూరు చేయడంలో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు.మహిళా స్వయం సహాయక సంఘాలు,యువత స్వయం ఉపాధి,మత్స్యకారులు,చిన్న వ్యాపారులకు రుణ సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. అర్హులైన లబ్ధిదారుల రుణ దరఖాస్తులను అనవసరంగా పెండింగ్‌లో ఉంచరాదని, ప్రభుత్వ శాఖలు సిఫార్సు చేసిన అర్హతగల దరఖాస్తులను నిబంధనల మేరకు సకాలంలో పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత కాలవ్యవధిలో సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ పీఎం సూర్యఘర్ వంటి ప్రతిష్టాత్మక పథకాలపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించి, రాయితీలను సద్వినియోగం చేసుకునేలా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం, పీఎం విశ్వకర్మ తదితర కేంద్ర ప్రాయోజిత పథకాల అమలులో బ్యాంకర్లు, ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. నాబార్డ్ ద్వారా గ్రామీణాభివృద్ధికి మరింత తోడ్పాటు అందించాలని సూచించారు. సమావేశంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ బి.జి.ఆర్. నాయుడు,ఆర్‌బీఐ ఆర్‌ఎం రామకృష్ణ, డీఆర్డీఏ పీడీ జి.శ్రీనివాసరావు,మెప్మా పీడీ శైలజ,నాబార్డ్ డీడీఎం స్వామినాయుడు,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు,బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భద్రతపై అవగాహన కల్పించాలి

**లక్కీ షాపింగ్ మాల్‌లో కాకినాడ జిల్లా పోలీసుల అవగాహన కార్యక్రమం**



**కాకినాడ, పెన్‌పవర్, సెప్టెంబర్ 18:**పిల్లల భద్రత, పోక్సో చట్టం, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నిర్మూలనపై కాకినాడ జిల్లా పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు.జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్, ఆదేశాల మేరకు కాకినాడ మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై బి. అనూష ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక లక్కీ షాపింగ్ మాల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల భద్రతపై తల్లిదండ్రులు, ముఖ్యంగా తల్లులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పోక్సో చట్టంపై పిల్లలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. వ్యక్తిగత ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పంచుకోవడం వల్ల ఎదురయ్యే అనర్థాలపై ప్రజలకు వివరించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అత్యవసర పరిస్థితుల్లో 112, సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930కు సమాచారం అందించాలని సూచించారు.గంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వారు 1972కు సమాచారం అందిస్తే బహుమతి అందజేస్తామని తెలిపారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన 'రైజ్ ఎగైనెస్ట్ గాంజా' కార్యక్రమం ద్వారా కూడా మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు గుర్తు చేశారు.కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది, శక్తి టీం సభ్యులు, లక్కీ షాపింగ్ మాల్ యాజమాన్యం, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నేర పరిశోధనలో ఇక శాస్త్రీయ ఆధారాల సేకరణ మరింత వేగం

- **మొబైల్ ఫోరెన్సిక్ యూనిట్ కుపచ్చజెండా ఊపిన**
- **ఎస్పీ బిందుమాధవ్**



**కాకినాడ, పెన్‌పవర్, సెప్టెంబర్ 18:**నేరస్థలాల్లో శాస్త్రీయ ఆధారాల సేకరణను మరింత వేగవంతం చేసేందుకు కాకినాడ జిల్లా పోలీసులకు మొబైల్ ఫోరెన్సిక్ వాన్ అందుబాటులోకి వచ్చింది. జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్పీ జి. బిందుమాధవ్, పచ్చజెండా ఊపి ఈ మొబైల్ ఫోరెన్సిక్ యూనిట్‌ను ప్రారంభించారు.

నేరస్థలానికి నేరుగా చేరుకుని అక్కడికక్కడే ఆధారాలను గుర్తించడం, డాక్యుమెంటేషన్ చేయడం,సేకరించడం, భద్రపరచడం, ప్రాథమిక పరిశీలన నిర్వహించడం వంటి సేవలను అందించేలా ఈ వాహనాన్ని రూపొందించారు. నేరస్థల పరిరక్షణతో పాటు సాధారణంగా కంటికి కనిపించని ఆధారాలను గుర్తించేందుకు హై-ఇంటెన్సిటీ ఫోరెన్సిక్ లైట్లు సహా అధునాతన పరికరాలను ఇందులో ఏర్పాటు చేశారు.వాన్‌లో రక్తం, వీర్యం వంటి జీవ ఆధారాల ప్రాథమిక పరీక్ష, సేకరణ కిట్లు, డీఎన్ఏ నమూనా సేకరణ కిట్, మాదకద్రవ్యాలు, పేలుడు పదార్థాల స్క్రీనింగ్ కిట్లు, గన్‌షాట్ రెసిడ్యూ సేకరణ కిట్, బుల్లెట్ హోల్ పరిశీలన కిట్ అందుబాటులో ఉన్నాయి.ట్రేస్ ఎవిడెన్స్ పరిశీలనకు స్టీరియో మైక్రోస్కోప్, డీఎస్ఎల్ఆర్ కెమెరా,బాడీ వోర్న్ కెమెరా,జీపీఎస్, సీసీటీవీ, డాష్‌బోర్డ్ కెమెరాలు,మినీ రిఫ్రిజిరేటర్, వెయింగ్ బ్యాలెన్స్, జనరేటర్ తదితర పరికరాలు కూడా ఉన్నాయి.అదేవిధంగా డిజిటల్ ఆధారాల సేకరణ, భద్రపరచడం, ఇమేజింగ్, ట్రయాజ్ కోసం ప్రత్యేక డిజిటల్ ఇన్వెస్టిగేషన్ కిట్, ఫోరెన్సిక్ ఇమేజర్, పెన్‌డ్రైవ్‌లు, మెమరీ కార్డులు, ఎస్ఎస్‌డీ స్టోరేజ్, డిజిటల్ డివైస్ అక్విజిషన్ పరికరాలు అందుబాటులో ఉన్నాయి. అనుమానాస్పద అగ్ని, గ్యాస్ ఘటనల్లో గ్యాస్ గుర్తింపు వంటి సేవలను కూడా ఈ యూనిట్ ద్వారా అందించవచ్చు.

మొబైల్ ఫోరెన్సిక్ యూనిట్ అందుబాటులోకి రావడంతో నేరస్థల స్పందన వేగవంతం కావడంతో పాటు, ఆధారాల సేకరణ--భద్రత, శాస్త్రీయ దర్యాప్తు, కేసుల పరిశోధనలో పోలీసులకు మెరుగైన ఫోరెన్సిక్ సహకారం లభించనుంది.కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) డా. మహంతి కిషోర్ కుమార్, అడిషనల్ ఎస్పీ (ఏఆర్) ఎస్. శ్రీనివాసరావు, ఎస్బీ డీఎస్పీ కె.వి.వి. సత్యనారాయణ, ఏఆర్ డీఎస్పీ వి.జి.శ్రీహరి రావు,క్లూస్ టీమ్ ఇన్‌స్పెక్టర్ పి.శ్రీనివాసరావు, క్లూస్ టీమ్ ఎస్సై ఎస్. ప్రశాంతి,డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ వి.శ్రీనివాసరావు, డీటీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ బి.రాజశేఖర్,రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఎం.నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఈపీడీసీఎల్ ఎస్‌ఈగా నల్లం ఉదయభాస్కర్

**కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎస్‌ఈ**



**కాకినాడ, పెన్‌పవర్, సెప్టెంబర్ 18:**కాకినాడ డివిజన్‌లో ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న నల్లం ఉదయభాస్కర్ పదోన్నతిపై కాకినాడ జిల్లా ఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజినీర్‌గా నియమితులయ్యారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా విద్యుత్ రంగానికి సంబంధించిన అంశాలు, తన కొత్త బాధ్యతలపై కలెక్టర్‌తో ఆయన చర్చించారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com